జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 06 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 29 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , తిథి: త్రయోదశి - 06:58:20 వరకు నక్షత్రంపూర్వఫల్గుణి - 15:21:17 వరకు కరణంతైతిల - 06:58:20 వరకు, గర - 19:00:31 వరకు పక్షంశుక్ల యోగంగణ్డ - 15:40:18 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### ఖానాపూర్ మున్సిపాలిటీ బీజేపీ వశం

**బీఆర్ఎస్ మద్దతుతో కమలం కైవసం**
**చైర్ పర్సన్ గా అంకం మౌనిక ఎన్నిక**
**వైస్ చైర్మన్‌గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్**

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. బీఆర్ఎస్ మద్దతుతో

మిగతా1 2లో..

### ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

**అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ**

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల

మిగతా 2లో..

# ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ

- జ్యుడీషియరీ వ్యవస్థ నిర్మాణంలో సానుకూల దృక్పథం
- ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు అనేది రాజ్యాంగ బాధ్యత
- కోర్టు ఏర్పాటు న్యాయ అవసరమే మాత్రమే కాదు
- నిబద్ధతతో ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది
- వందేళ్లకు తగ్గట్టుగా మౌలిక సౌకర్యాల కల్పన తప్పనిసరి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం కోర్టులు
- కోర్టు సముదాయాన్ని నిర్మించడం గొప్ప విషయం
- ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన అభినందనీయం
- సాధారణ పౌరుడికి న్యాయస్థానమే చివరి ఆశ
- ఆ నమ్మకాన్ని నిలబెట్టడం మా ప్రభుత్వ బాధ్యత
- రాష్ట్రవ్యాప్తంగా 49 కోర్టులు నిర్మించడమే లక్ష్యం
- నివాస సముదాయాల కోసం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- రాష్ట్రంలో హైకోర్టు జోన్-2 నివాస భవన నిర్మాణం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా శంకుస్థాపన
- తెలంగాణ న్యాయ వ్యవస్థ చరిత్రలో మరో మైలురాయి..



తెలంగాణ న్యాయవ్యవస్థ చరిత్రలో ఆదివారం మరో ముఖ్యమైన మైలురాయి నమోదైంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని బుద్వేల్‌లో నిర్మించనున్న హైకోర్టు జోన్--×× భవనానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు, హైకోర్టుకు చెందిన పలువురు న్యాయమూర్తులు హాజరయ్యారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో కోర్టు గదులు, డిజిటల్ లైబ్రరీలు, పరిపాలనా విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు రెండో దశలో న్యాయమూర్తుల నివాస గృహాలను కూడా

మిగతా 2లో..



### బాసర క్షేత్రానికి రానున్న కొత్త శోభ

**పునఃనిర్మాణానికి రూ.225 కోట్లు కేటాయింపు**

**నేడు భూమి పూజ చేయనున్న సీఎం రేవంత్**



దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారని

మిగతా 2లో..

# కబ్జాకు పన్నాగం

- రూ. 7వేలకోట్ల ప్రభుత్వ భూమి కబ్జా
- కబ్జా చేస్తున్న అధికార పార్టీ నేతలు
- దీనివెనుక మంత్రి పొంగులేటి హస్తం
- 373 ఎకరాల సర్కారు భూమిపై కన్ను
- కబ్జా చేస్తుంటే హైడ్రా ఏం చేస్తుంది?
- హరీశ్‌రావు సంచలన ఆరోపణలు



నాదర్‌గుల్‌లో రూ. 7వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు అధికార పార్టీ నేతలు తెరలేపారని హరీశ్‌రావు ఆరోపించారు. సర్వేనంబర్ 613 (కొత్త సర్వేనంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల భూకబ్జా వెనుక మంత్రి పొంగులేటి శ్రీనివ్ష ్స రెడ్డి.. పలు కంపెనీలకు చెందిన పెద్దలు ఉన్నారని అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తరతరాలుగా ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న 600 మంది పేద రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ, బౌన్సర్లు,

మిగతా 12లో..

# తరుముకొస్తున్న యుద్ధ మేఘాలు!

- ఇరాన్‌పై అణుదాడికి అమెరికా సిద్ధం!!
- అణు ఆయుధాలను ప్రయోగానికి రెడీ
- టెహ్రాన్ నగరంపై అమెరికా టార్గెట్
- జనసాంద్రత కలిగిన నగరాలపై దృష్టి
- భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం

పశ్చిమ ఆసియాలో యుద్ధం పెను ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఇరాన్‌లోని అణు కేంద్రాలు , సైనిక స్థావరాలపై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు తీవ్రతరం కావడంతో, పరిస్థితి అణు యుద్ధానికి దారితీసే అవకాశం ఉందనే హెచ్చరికలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దాదాపు కోటి జనాభా కలిగిన టెహ్రాన్ నగరంపై అణు ఆయుధాల ప్రయోగం జరిగితే సంభవించే భారీ ప్రాణనష్టం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జరిగితే కేవలం

మిగతా 12లో..


## ట్రంప్ గడువు పొడిగింపు

- హర్మూజ్ జలసంధిపై ట్రంప్ కీలక మలుపు
- జలసంధి తెరవాలని ఇరాన్‌కు అల్టిమేటం
- మౌలిక వసతులపై దాడి చేస్తామని హెచ్చరిక
- ఇరాన్ నుంచి ఎఫ్ 15 పైలట్‌ను కాపాడాం
- ఒక్క సైనికుడినీ యుద్ధభూమిలో విడవం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన
- పైలట్ కోసం వచ్చిన విమానాన్ని కూల్చివేశాం
- అమెరికా, ఇజ్రాయెల్‌కు బిగ్ సర్‌ప్రైజ్ ఇస్తాం
- డొనాల్డ్ ట్రంప్ కు ఇరాన్ తీవ హెచ్చరికలు



అమెరికా- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన విధించిన

మిగతా 12లో..






# సంపాదకీయం

## రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ

మొదటిపేజీ తరువాయి..

నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనం వారసత్వ కట్టడం కావడంతో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బుద్వేల్‌లో ఈ ఆధునిక కాంప్లెక్స్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమవుతున్న ఈ జోన్--×× భవనం ద్వారా న్యాయ సేవలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, తెలంగాణలో పెరుగుతున్న జనాభా మరియు న్యాయ అవసరాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయస్థానాలకు అవసరమైన



భవనాలు, సాంకేతిక వనరులు అందుబాటులోకి రావడం ద్వారా సాధారణ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని చెప్పారు. కొత్త హైకోర్టు ప్రాంగణం కోసం విలువైన భూమిని కేటాయించి, నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడారు. దాదాపు 23 ఏళ్ల సుదీర్ఘ కాలంగా న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే హైకోర్టు జోన్-1 భవన కాంప్లెక్స్ నిర్మాణంలో ఉందని, ప్రస్తుతం హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ అని, కోర్టు గది వెనక మరో ప్రపంచం ఉంటుందని తెలిపారు. కోర్టు కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయని, జడ్జిల నివాస సముదాయాల్లో కార్యకలాపాలు నడుస్తూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతోందని కితాబిచ్చారు. జ్యుడీషియరీ వ్యవస్థ నిర్మాణంలో సానుకూల దృక్పథంతో సాగుతున్నారు. ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు అనేది రాజ్యాంగ బాధ్యత. కోర్టు ఏర్పాటు న్యాయ అవసరమే కాదు, నిబద్ధతతో ఏర్పాటు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జోన్ -1 నిర్మాణం బాగా జరుగుతోంది. జ్యుడీషియరీ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు వెళ్లాల్సి ఉంది. వందేళ్ల అవసరాలకు తగిన విధంగా మౌలిక సౌకర్యాల కల్పన తప్పనిసరని తెలిపారు.

భారత్‌లో దేవాలయం, మసీదు, చర్చి లేదా గురుద్వారా నిర్మించడం ఎంత గొప్ప విషయమో, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంతకంటే గొప్ప విషయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. న్యాయం కోసం ప్రాంగణాన్ని సృష్టించడం అంటే అన్ని మతాల ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్లేనని ఆయన పేర్కొన్నారు. దేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావుల సమక్షంలో ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తన జీవితంలో లభించిన అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. సాధారణ పౌరుడికి న్యాయస్థానమే చివరి ఆశ అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టడం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నూతన హైకోర్టు కేవలం ఒక భవనం కాదు, ఇది తెలంగాణ ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. శాసన, కార్యనిర్వాహక, మరియు న్యాయ వ్యవస్థలు పరస్పర గౌరవంతో, సహకారంతో పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే 100 సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు, అణగారిన వర్గాల వారు తమ సమస్యలు వినిపించుకునే వేదికగా ఈ న్యాయ మందిరం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న మొదటి నిర్ణయాల్లో కొత్త హైకోర్టు నిర్మాణం ఒకటని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇందుకోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించామని, జోన్-1 పనులు ఇప్పటికే వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అందుకే జోన్-2 నివాస భవనాలకు శంకుస్థాపన జరిగిందని, ఈ ప్రాజెక్టు మొత్తాన్ని డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. కేవలం హైకోర్టు మాత్రమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 49 కోర్టులు, నివాస సముదాయాల కోసం కొత్త ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైకోర్టు భవన నిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉంది. రాజకీయ నాయకుల జీవితాల్లో ఇలాంటి సందర్భం అరుదుగా వస్తుంది. ప్రార్థనా మందిరాల నిర్మాణంలో పాల్గొనడం అరుదుగా వస్తుంది. హైకోర్టు కాంప్లెక్స్ అనేది అన్ని వర్గాల ప్రజలకు ఆలయం వంటిది. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు స్వతంత్రంగా పని చేస్తాయి. సామాన్య ప్రజలు న్యాయం కోసం చివరగా కోర్టు తలుపు తడతారు. హైకోర్టు కాంప్లెక్స్ ప్రాజెక్టు చేపట్టడం తనకు, తమ ప్రభుత్వానికి గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.

## బాసర క్షేత్రానికి రానున్న కొత్త శోభ

మొదటిపేజీ తరువాయి..

స్థలపురాణం చెబుతోంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునఃనిర్మాణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ముందు అధికారులు



శృంగేరి వెళ్లి పీఠాధిపతుల ఆశీస్సులు, అనుమతులు తీసుకున్నారు. గర్భాలయం, రాజగోపురం, మాడ వీధులు, కోనేరు వంటి నిర్మాణాలపై వారి సూచనలను స్వీకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను ఖరారు చేశారు. సంప్రదాయాలకు, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏటా లక్షలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగే ఈ క్షేత్రానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఆలయం ఇరుకుగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని భారీగా విస్తరించనున్నారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఏకంగా 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. అంటే ఆలయం మూడు రెట్లు విశాలం కానుంది. ఇందులో భాగంగా 2 వేల చదరపు అడుగుల గర్భాలయం, అర్ధమండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరిస్తారు. పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రతి నిర్మాణం శాశ్వతంగా ఉండేలా శిలలతో చేపట్టనున్నారు. ఉత్తర దిక్కున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మిస్తారు. ఆలయం చుట్టూ 33 అడుగుల వెడల్పుతో మాడ వీధులు ఏర్పాటు చేస్తారు. ఈశాన్య దిక్కున పవిత్ర కోనేరు, తూర్పున ఆధ్యాత్మిక శోభతో తోరణాలు నిర్మిస్తారు. దాదాపు 6 వేల మంది భక్తులు వేచి ఉండేలా 70 వేల చదరపు అడుగులలో క్యూ కాంప్లెక్సులు, 200 మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు ధ్యాన మందిరం, విశాలమైన వంట, భోజనశాలలు, ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది జూన్‌లో గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం బాసరకు తరలివస్తారు. వారిని దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం నుంచి మరోవైపు వెళ్లేందుకు అండర్‌పాస్, సోలార్ రూఫ్‌టాప్‌తో కూడిన వాహనాల పార్కింగ్, ఆలయ ప్రాంగణంలో పుష్పవనం, హెల్త్ సెంటర్ వంటివి కూడా ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ పనులతో బాసర క్షేత్రం దేశంలోనే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకోనుంది.

## బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్‌ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్‌లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు. ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం, బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు ా.×.=., జ.ాూ.ాూ.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు. పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని(ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ పట్ల భయం ఉంటే, మరోవైపు బీజేపీ పట్ల మీకు నమ్మకం ఉంది. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ వారి కమీషన్ల దందా, అవినీతి పట్ల భయం ఉంటే, మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది. ఒకవైపు చొరబాటుదారుల బెడద పట్ల భయం ఉంటే, మరోవైపు రాష్ట్రం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టగల బీజేపీ పట్ల నమ్మకం ఉందని అన్నారు. ఈ క్రమంలోనే 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 'మహిళా రిజర్వేషన్ల చట్టం'ను అమలు చేసేందుకు అవసరమైన బిల్లులను ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. "ఇప్పటివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన సోదరీమణులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించింది. మేము 3 కోట్ల మంది సోదరీమణులను 'లఖ్‌పతి దీదీ' లుగా మార్చాము. ఈ క్రమంలోనే దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో మహిళల పాత్ర మరింత పెరగడం అత్యంత ఆవసరం. అందుకే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేలా మా ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే బంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న సోదరీమణులందరూ ఈ రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేలా చేయడానికి ప్రస్తుతం కృషి చేస్తున్నాం. అందుకే ఏప్రిల్ 16- 18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశాం. మన తల్లులు, సోదరీమణులకు దక్కాల్సిన ఈ హక్కు గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇకపై ఎటువంటి జాప్యం చేయడం సముచితం కాదు. కూచ్ బెహార్ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. జనాభా నియంత్రణలో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, సీట్ల కేటాయింపు విషయంలో ఎటువంటి నష్టాన్ని ఎదుర్కోవు. అందరూ లబ్ధి పొందుతారు. అన్ని రాష్ట్రాల భాగస్వామ్యం, ప్రతి ఒక్కరి హక్కులు సురక్షితంగా ఉంటాయి.

## ఖానాపూర్ మున్సిపాలిటీ బీజేపీ వశం

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. పనిలో పనిగా వైస్ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ దక్కించుకుంది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక (బీజేపీ), వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ (బీఆర్ఎస్) లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తును జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఐటీడీఏ పీవో



యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియ శనివారం ఉద్రిక్తతకు దారితీసింది. కోరం ఎంపికలో 9వ వార్డు కౌన్సిలర్ అంకం మౌనిక (బీజేపీ), 6వ వార్డు కౌన్సిలర్ సోయబ్ (బీఆర్ఎస్) ఎంపికైనప్పటికీ అధికారులు ధ్రువీకరించలేదు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జోక్యంతో గందరగోళం నెలకొనడంతో ఎంపికను అధికారులు ఆదివారానికి వాయిదా వేశారు. దీనిని నిరసిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఎమ్మెల్యే తీరుకు వ్యతిరేకంగా విపక్షాలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించాయి.

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

మొదటిపేజీ తరువాయి..



పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Kurmelkar Harindranath S/o Kurmelkar Vithal Rao R/o H. No. 11-8, Saraswathi Nagar, Village Dasnapur, Mdl; Mavala, Dist. Adilabad is the owner of Plot No. 31, measuring 40' x 60'=2400 Sq Ft, in Sy. No. 54, situated at Mavala, Adilabad, and he is availing a loan from State Bank of India, Br. Adilabad Main.

That, the original link document No. 9216/2019 is been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title. If any one finds the above document kindly handover to undersigned.

If anyone got/found the above document No. 9216/2019, they shall handed over to the bank.

If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived.

Dt: 25-03-2026

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH Building,
N.H.No.44, Adilabad
**Cell: 9440005500**

## అక్రమ పొత్తు వల్లే మున్సిపల్ పీఠం చేజారింది

- ఎమ్మెల్యే బొజ్జు పటేల్
- అధికార పార్టీ దుందుడుకు చర్య ఖానాపూర్ ప్రాంత ప్రజల అభీష్టం మేరకే కలిశాం
- బిజెపి బీఆర్ఎస్ నాయకులు
- రితీష్ రాథోడ్ జాన్సన్ నాయక్‌ల వెల్లడి



**ఖానాపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కి అక్రమ మార్గంలో పత్రం పొత్తులతో పట్టణ మున్సిపల్ పీఠం చేజారిందని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆరోపించారు అయినప్పటికీ పట్టణ అభివృద్ధికి తాము హామీ ఇచ్చిన మేరకు 12 వార్డులను పనులు చేసి తీర్థమన్నారు ఈ మేరకు బిజెపి టిఆర్ఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు రతీష్ రాథోడ్ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయకులు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దుందుడుకు చర్య పట్టణ ప్రజల అభీష్టం మేరకే పొత్తులో భాగంగా చైర్మన్ వైస్ చైర్మన్ పీఠాలను దక్కించుకున్నామని ఇది తమ విజయం కాదని పట్టణ ప్రజల విజయమేనని ప్రకటిస్తూ అభివృద్ధికి కేంద్రం నుంచి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని బిజెపి నాయకులు రితీష్ రాథోడ్ తెలిపారు పట్టణాభివృద్ధికి తమ వంతు కృషి కూడా ఉంటుందని బి ఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ అన్నారు. పట్టణ మున్సిపాలిటీలో చైర్మన్ వైస్ చైర్మన్ ల పదవి తగ్గించుకున్న సందర్భంగా బిజెపి టీఆర్ఎస్ పార్టీలు సంబరాలను జరుపుకున్నారు

## సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల పాఠశాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మంచిర్యాల, 5,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల పాఠశాలలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సేవలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి విద్యార్థులకు ఆదర్శమన్నారు. విద్యార్థులు ఆయన జీవిత విశేషాలను వివరించి, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్లు కె. రజిత, ఎస్. సత్యరాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకలో అధ్యాపకులు బి. ప్రియాంక, ఇ. శైలజతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాన్యుల ఆస్థి జప్తు!

### ప్రభుత్వ కార్యాలయానికి మినహాయింపు!



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డీసీపీ కార్యాలయానికి సంబంధించిన ఆస్తిపన్ను గత దాదాపు పది సంవత్సరాలుగా చెల్లించకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.సాధారణ ప్రజల నుంచి కఠినంగా పన్నులు వసూలు చేసే కార్పొరేషన్ అధికారులు, ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన భారీ బకాయిల విషయంలో మాత్రం చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారిక లెక్కల ప్రకారం 2005--2006ఆర్థిక సంవత్సరం నుండి 2025--26 ఆర్థిక సంవత్సరం ఆరు నెలల పెండింగ్ బిల్లుతో కలిపి డీసీపీ కార్యాలయానికి సంబంధించిన ఆస్తిపన్ను భారీగా పేరుకుపోయింది.ఇందులో ప్రాథమిక ఆస్తిపన్ను రూ.7,69,062గా ఉండగా, పెనాల్టీ రూ.16,28,214గా లెక్కించబడింది.మొత్తం కలిపి రూ.23,97,276 డీసీపీ కార్యాలయం చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.ఈపన్నులో 1870 రూపాయలు రాయితీ మినహాయింపు ఇచ్చే ఆస్కారం ఉందని తెలిసింది. ఈ భవనం గతంలో సబ్ కలెక్టర్ కార్యాలయంగా ప్రజలకు సేవలు అందించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం పరిపాలనా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ భవనంలో డీసీపీ కార్యాలయం ఏర్పాటు చేయబడింది.అప్పటి నుండి ఈకార్యాలయం కొనసాగుతున్నప్పటికీ,ఆస్తిపన్ను చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయ వనరుల్లో ఆస్తిపన్ను ప్రధానమైనది.ఈఆదాయంతోనే రోడ్లు,డ్రైనేజీలు వీధి దీపాలు,తాగునీటి సౌకర్యాలు,పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి అభివృద్ధి పనులు నిర్వహించబడతాయి.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన భారీ బకాయిలు పేరుకుపోవడం కార్పొరేషన్ ఆర్థిక స్థితిపై ప్రభావం చూపే అంశంగా మారుతోంది.ఇక మరోవైపు సాధారణ ప్రజలు ఒకటి లేదా రెండు సంవత్సరాలు ఆస్తిపన్ను చెల్లించకపోతే ముక్కు పిండి వసూలు చేసే అధికారులు విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో అదే సందర్భంలో కొంతమంది సామాన్యులకు వెంటనే నోటీసులు జారీ చేసి, తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం జప్తు చర్యలు చేపట్టిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి. ఆస్తులపై స్వాధీనం చర్యలు తీసుకోవడం వంటి కఠిన చర్యలు కూడా అమలు చేస్తున్నారు.అదే విధానం ప్రభుత్వ కార్యాలయాల విషయంలో అమలుకాకపోవ డంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. పన్నులు చెల్లించాల్సిన బాధ్యతను ముందుగా ప్రభుత్వ సంస్థలే నెరవేర్చాలి. కానీ భారీ బకాయిలు ఉన్నప్పటికీ సంవత్సరాల తరబడి చెల్లింపులు జరగకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది."సామాన్యులకు ఒక న్యాయం, ప్రభుత్వ కార్యాలయాలకు మరో న్యాయమా?"అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రతి రూపాయి ముఖ్యమైన సమయంలో,ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు నిల్వ ఉండటం పరిపాలనా లోపంగా భావిస్తున్నారు. ఈబకాయిలు వసూలు చేసినట్లయితే కార్పొరేషన్ అభివృద్ధి పనులకు ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులు వంటి ప్రజలకు అవసరమైన సేవలను మెరుగుపరచడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుచేత మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తక్షణమే స్పందించి డీసీపీ కార్యాలయానికి నోటీసులు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. బకాయిలను వసూలు చేసి ప్రభుత్వ కార్యాలయాలకూ, సామాన్య ప్రజలకూ ఒకే విధానం అమలు పరుస్తామని తెలియజేయలన్నారు. పన్నుల వసూలులో ఎలాంటి తేడా లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలే చట్టాలను పాటించకపోతే ప్రజల్లో దిక్కారాస్వరం వినిపించే ఆస్కారం ఉంది. కార్పొరేషన్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని బకాయి ఆస్తిపన్ను వసూలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి) :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత స్వతంత్ర ఉద్యమంలో విశేష సేవలు అందించారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం ఉప ప్రధానిగా దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, డిఈఓ భోజన్న, పరిశ్రమల జిల్లా మేనేజర్ నరసింహా రెడ్డి, యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, పలువురు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లాలో ఘనంగా బాబు జాగ్జీ వన్ రామ్ జయంతి వేడుకలు





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి) :** మాజీ ఉప ప్రధాని, బాబు జగ్ జ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన బాబు జగ్జీవ న్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పా ర్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాన్య కు టుంబంలో జన్మించిన జగజ్జీ వన్ రామ్, దేశంలోనే అత్యధి క కాలం పార్లమెంటేరియన్‌గా ఉండి రక్షణ, కార్మిక, వ్యవసా య శాఖల మంత్రిగా, ఉప ప్ర ధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియా డారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లు, ఇతర వ్యస నాలకు బానిస కాకుండా, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముం దుకు సాగాలని సూచించారు. బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మ హనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని, స మాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధి కారుల నుంచి మార్గదర్శక త్వం పొందాలని కోరారు. యువత కోసం ప్రభుత్వం పాలిసెట్, ఐటీఐ వంటి వివిధ వృత్తి విద్యా కోర్సులతో పాటు, విదేశీ విద్య కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ నిధి వంటి పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వి ని యోగం చేసుకోవాలని తెలిపారు.

నిరుద్యోగ యువత స్వ యం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పీఎంఈజీపీ, ముద్రా లోన్ల వంటి పథకాల ద్వారా రాయితీతో కూడిన రుణాలు అందిస్తోం దని వివరించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, పాడి పశువుల పంపిణీ, సోలార్ ఫా మ్స్ వంటి కార్యక్రమాలను మ రింత సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎస్సీ వర్గానికి చెందిన న్యాయవాదులకు శిక్షణ, స్టై పెండ్ అందిస్తున్నామని, అలాగే ఎల్పీఎస్ భూములకు బోర్లు, విద్యుదీకరణ పనులు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరి కీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు అవకాశాలని సద్వి నియోగం చేసుకొని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరా లను అధిరోహించాలనీ కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లా డుతూ, మహనీయుల త్యా గాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయా లని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ప్ర జలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నిరుద్యోగ సమస్య ప రిష్కారానికి ఆదిలాబాద్‌లో సుమారు 2000 ఎకరాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రాథమిక సర్వే పూర్తయిందని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్ల డించారు. అలాగే ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న విమా నాశ్రయ నిర్మాణ పనులు మరో రెండు మూడు నెలల్లో ప్రారంభమవుతా యని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గ్రీన్ ఛానల్ ద్వారా లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. దళిత యువతకు బ్యాంకుల ద్వారా త్వరితగతిన రుణాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు స్ఫూర్తిగా తీ సుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్థానిక ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా చిత్రప టానికి, జగ్జీవన్ రామ్, అంబే ద్కర్, పూలే దంపతుల విగ్ర హాలకు, జగ్జీవన్ రామ్ కూడలిలోని విగ్రహం వద్ద కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, జిల్లా అ ధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయ కులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, ఈడి మనోహర్, డిఎం అండ్ హెచ్‌ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ పై కాషాయపు జెండా




- మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న బీజేపీ, బిఆర్ఎస్‌లు
- ఎమ్మెల్యేకు షాక్ ఇచ్చిన మున్సిపల్ ఫలితం

**ఖానాపూర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠకు తెరలేపిన ఖానాపూర్ మున్సిపల్ పీఠం ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసింది. బిజెపి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకొని ఉత్కంఠతకు తెరదించింది. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు వరసగా మూడుసార్లు వాయిదా పడడంతో రాష్ట్రంలోని సంచలనాలకు తెరలేపింది. మూడుసార్లు వాయిదా పడుతూ వస్తు ఉద్రిక్త పరిస్థితులకు దారితీసినప్పటికిని నాలుగోసారి చైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఆదివారంమధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ ఎన్నికల కేంద్రానికి రాగా, బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లతో వచ్చారు, అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ సైతం బిజెపి నుండి గెలుపొందిన నలుగురు కౌన్సిలర్లతో ఎన్నికల కేంద్రానికి చేరుకున్నారు. అనంతరం మూడు పార్టీలకుకు చెందిన కౌన్సిలర్లకు ఎన్నికల కేంద్రంలో ఎన్నికల అధికారులు వారికి ప్రత్యేకంగా కేటాయించిన సీట్లలో కూర్చోగా ఎన్నికల అధికారులు 12 మంది కౌన్సిలర్లకు ఎన్నికలు జరిగే విధానాన్ని వివరిస్తూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించారు. మొత్తం12 మంది కౌన్సిలర్లులో బిజెపి నుండి చైర్మన్ అభ్యర్థిగా అంక మౌనిక ను బిఆర్ఎస్ నుండి వైస్ చైర్మన్ గా షేక్ హుస్సేన్ లను బిఆర్ఎస్ బిజెపిలో పొత్తులో భాగంగా బలపరిచి ప్రతిపాదించగా బిజెపి చైర్మన్ అభ్యర్థి అయిన అంకం మౌనికకు , షేక్ షోయబ్ హుస్సేన్ కు చెరి7 ఓట్లు వచ్చాయి. చేతులెత్తి మద్దతును బిజెపి బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లు తెలపడంతో చైర్మన్గా అంక మౌనిక వైస్ చైర్మన్ గా షేక్ షోయబ్ హుస్సేన్లు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు యువరాజ్ మర్మాత్ సిపిఓ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణిలు ప్రకటించారు. ఎక్స్ ఆఫిషియో సభ్యునిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పటికిని కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థి అయిన రాజుర సత్యం కు రెండోసారి చైర్మన్ పీటం కలిసిరాక 6 ఓట్లు వచ్చాయి. ఒక ఓటుతో అంక మౌనిక చైర్మన్గా, వైస్ చైర్మన్‌గా షోయబ్ హుస్సేన్ గెలుపొందారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి

- నివాళులు అర్పించిన బోథ్ ఎమ్మెల్యే




**నేరడిగొండ ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జాగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా నెరడిగొండ నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన బాబుజీ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ప్రతాప్, వెంకటేష్, శ్రీను, విలాస్, ఉత్తమ్, సంతోష్, అశోక్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదులవాడలో బాబు జగజీవన్ రాం జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** ఇదులవాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత మాజీ ఉపప్రధాని బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కళ్యాణి, ఉపసర్పంచ్ మారిశెట్టి ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ సర్పంచ్ గద్దల సత్తయ్య, మమిడి కిరణ్ మిట్టా సత్తయ్య, చిలుకూరి సతీష్, ఇగురపు సంతోష్, గడ్డల శ్రీ శైలం వార్డ్ సభ్యులు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం గ్రామం ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన జగజీవన్ రామ్

కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితం చేసిన జగజీవన్ రామ్ సేవలను స్మరణ జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఉపప్రధాని బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎమెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వరరావు పాల్గొన్నారు. కలెక్టర్ గుర్తు చేశారు, బాబు జగజీవన్ రామ్ తన జీవితాన్ని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారని. ఎమెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, ఆయన ఆశయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అదనపు కలెక్టర్ డేవిడ్ బాబు జగజీవన్ రామ్ 14 ఏళ్ల వయసులో అసమానతలపై పోరాడి, 32 సంవత్సరాలు కేంద్రమంత్రిగా సేవ చేసిన నాయకుడని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## దేశ ప్రగతి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 5, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** దేశ ప్రగతి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం జరుపుకోనున్న నేపథ్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, గత 47 సంవత్సరాలుగా బీజేపీ "దేశం ముందు -- పార్టీ తర్వాత" అనే సిద్ధాంతంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల అంకితభావం వల్లే ఈరోజు బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశ అభివృద్ధి లక్ష్యంగా చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దేశం కోసం పని చేసే పార్టీ బీజేపీ మాత్రమేనని, కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు కుటుంబ ప్రయోజనాలు, స్వలాభం కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. రేపు జరగనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవల మంచి ర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాముడు పేరు చెప్పి బీజేపీ రాజకీయాలు చేస్తుం దన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాముడు చూపిన మార్గంలో అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేసే సిద్ధాంత పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికల సమయంలో ముస్లిం ఓట్ల కోసం మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ముస్లిం మహిళల సంక్షేమం కోసం ట్రిపుల్ తలాక్ చట్టం తీసుకువచ్చిన ఘనత బీజేపీదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, తుల ఆంజనేయులు, ఆకుల అశోక్ వర్ధన్, వంగపల్లి వెంకటేశ్వర్ గౌడ్, బెల్లంకొండ మురళి, కమలాకర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, బోయిని దేవేందర్, కొండ వెంకటేష్, రెడ్డిమల్ల అశోక్, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి హిందూ సమ్మేళన సభను విజయవంతం చేయండి

-హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ శ్రీరామ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి): డాక్టర్ జీ ఆర్ఎస్ఎస్ ను స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మఖ్తల్ ఉప మండలం హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రాంలీలా మైదానం నుండి పట్టణ పురవీధుల గుండా





దాదాపు 200 బైకులకు కాషాయం జెండాలు కట్టి జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ భారీ హిందూ సమ్మేళన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన అధ్యక్షులు డాక్టర్ శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి మాలేకటి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అందుకు నువ్వు దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు మరియు హిందూ సమ్మేళనాలతో ఈ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. కావున మన మఖ్తల్ ఉప మండలం హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నేడు స్థానిక శ్రీ నల్లజానమ్మ ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించి రాంలీలా మైదానంలో ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళన సభ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి హిందూ సమ్మేళన సభకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ముఖ్యవక్తాలు, పీఠాధిపతులు పాల్గొని హిందూ ధర్మం పట్ల సందేశం ఇవ్వనన్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి మఖ్తల్ వివిధ గ్రామాల హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యులు, హిందూ ధార్మిక సంస్థల సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.

ఘనంగా మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ IPS పోలీసులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.



ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని ఎస్పీ గారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరభవం కలిగిన సమాజానిర్మానం కోసం ప్రయత్నించాలని ఎస్పీ గారు తెలిపారు.

# పోలీసు ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్



జయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్యం అనంతరం రక్షణ, కార్మిక, వ్యవసాయ వంటి ముఖ్య మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, దళితుల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు.

ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శప్రాయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

- దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత
- వనపర్తిలో జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపనకు చర్యలు తీసుకోవాలి: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): రైతుల సంక్షేమం, దేశ రక్షణ, అణగారిన వర్గాల



అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, బాల్యం నుంచే



దళితుల హక్కుల కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. గ్రీన్ రివల్యూషన్‌లో ఆయన పాత్ర కీలకమని, బంగ్లాదేశ్ విమోచన సమయంలో రక్షణ మంత్రిగా ఆయన నాయకత్వం విశేషమని పేర్కొన్నారు. ఉప ప్రధాని హోదాలో కూడా దేశానికి సేవలందించారని గుర్తు చేశారు. సమానత్వం కోసం పాటుపడిన నాయకుడిగా ఆయన జన్మదినాన్ని 'సమతా దివస్'గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని సూచించారు. వనపర్తిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపనకు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, దేశానికి గర్వకారణమైన నాయకుడిగా జగ్జీవన్ రామ్ నిలిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరంలో కీలకపాత్ర పోషించడమే కాకుండా, అనంతరం కేంద్ర మంత్రిగా దాదాపు 30 ఏళ్లపాటు సేవలందించారని తెలిపారు. గ్రీన్ రివల్యూషన్ ద్వారా దేశంలో ఆహార సమస్యను అధిగమించడంలో ఆయన పాత్ర విశేషమని అన్నారు. పిల్లలకు ఉన్నత విద్య అందించడం ద్వారా వారు జీవితంలో స్థిరపడగలరని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆయన జీవితంపై గీతాలు ఆలపించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఎస్సీ సంక్షేమ అధికారి రాంజీరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వివిధ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# "నవ సమాజ నిర్మాణ.. మహనీయుడు జగ్జీవన్ రాం"

- జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్
- మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి
- శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కుల రహిత నవ సమాజ నిర్మాణానికి కృషి చేసిన గొప్ప మహనీయుడు అని బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు పట్టణ కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట', జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... కుల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. "సామాజిక న్యాయం, సమానత్వం కోసం అట్టడుగు వర్గాల తరపున అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా, ఆయనకు నా హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ గారు భారతదేశ రాజకీయాల్లో ఎంతో ప్రభావవంతమైన నాయకుడు మాత్రమే కాకుండా, నిస్వార్థ సేవకు, న్యాయ పోరాటానికి ప్రతీక అని, సామాజిక శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి, నిస్వార్థంగా కొనసాగించిన ఉద్యమాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు, అణగారిన వర్గాల శబ్దంగా, వారికి వేదికగా నిలిచిన వ్యక్తిగా, ఆయన తన జీవితాన్ని న్యాయబద్ధమైన సమాజ నిర్మాణానికి అంకితమిచ్చారని, ఆయన చూపిన మార్గం, ఇచ్చిన సందేశం మనకు నిరంతర స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ శాసన సభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. "ఆయన ఆశయాలు సమాజాన్ని



1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, జగ్జీవన్ రామ్ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ సభలో సభ్యుడైనట్లు తెలిపారు. ఆయన లోక్‌సభ (భారత పార్లమెంటు దిగువ సభ) సభ్యుడిగా పనిచేసి కార్మిక, వ్యవసాయం మరియు రక్షణ మంత్రిత్వ శాఖలను నిర్వహించినట్లు, తన మేధస్సు, దృఢ సంకల్పం, ప్రజల పట్ల నిబద్ధత కారణంగా కేంద్ర మంత్రివర్గంలో దీర్ఘకాలం పాటు సేవలందించిన అరుదైన నాయకుడని వివరించారు.ఈ రోజు, ఆయన జయంతిని పురస్కరించుకుని మనందరం ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక సమానత్వం, ఐక్యత, విలువలను పాటించాలని, ముందుకు నడిపించే శక్తిగా నిలిచాయి. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, న్యాయం మరియు సమానత్వానికి నిలువెత్తు ప్రాతినిధ్యంగా నిలిచారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాజిక ఉద్యమ నాయకుడు మాత్రమే కాక, భారత రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్టడీ సర్కిల్ ఏర్పాట్లకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కుల రహిత సమాజం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పి అందులో అన్ని కులాల విద్యార్థులకు అవకాశం కల్పించాలని తద్వారా కులరహిత సమాజానికి బాటలు పడతాయని ఆయన పేర్కొన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధు



డని, ప్రజా ప్రతినిధిగా తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ఆయనను ఆదర్శంగా యువత ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మెన్ తీగల సునేంద్ర, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఉమాపతి, దళిత సంఘాల నాయకులుకోళ్ల శివ, వార్డెన్ చెన్నయ్య,వంకేశ్వరం నిరంజన్, వంకేశ్వరం మణెమ్మ, జెట్టి ధర్మరాజు, గుట్ట విజయ్, ఎగిరిపల్లి కాశన్న, అంతటికాశన్న, కొత్తపల్లి శివప్రసాద్, ప్రభాకర్, జానయ్య, కొత్త శ్రీనివాసులు, రమేష్ బహదూర్, జెట్టి వెంకటేష్, డా. రమేష్ చంద్ర,గుంపల్లి అశోక్, జయశంకర్, చంటి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# 9న హరీష్ రావు పర్యటన.. భారీగా తరలిరండి

- సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్లపై సూచనలు
- ప్రజాభిప్రాయాలకు విరుద్ధంగా రిజర్వాయర్ నిర్మాణం: నిరంజన్ రెడ్డి విమర్శ

గోపాల్ పేట, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న రైతు దీక్షలకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఈనెల 9న సంఘీభావం ప్రకటించనున్నారు. ఈ మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటన నేపథ్యంలో ఆదివారం గోపాల్‌పేట, బుద్దారం, రెవెల్లి రైతు దీక్షా శిబిరాలు, ఏదుల గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సభాస్థలిని సందర్శించి నాయకులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, కానీ ప్రజలు వ్యతిరేకిస్తున్న గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. ఇప్పటికే 98 రోజులుగా రైతులు దీక్షలు కొనసాగిస్తున్నారని, భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేస్తున్నారని తెలిపారు. ఏదుల రిజర్వాయర్ నుంచి ఒక తూము ద్వారా ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, కొత్త రిజర్వాయర్ నిర్మాణం వల్ల పూర్తిగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు ప్రజల భావాలను పట్టించుకోకుండా ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేందుకు హరీష్ రావు సభలో గర్జించనున్నారని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.





# బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి చిరస్మరణీయం : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి బ్యూరో) దేశ ఉప ప్రధానిగా, రక్షణ, కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ బహుజనుల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ చౌరస్తాలో ఉన్న



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, రాజేందర్ రెడ్డి, అజ్మత్ అలీ, ఎండి తాహెర్, ప్రవీణ్ కుమార్, జే. చంద్రశేఖర్, గులాం జహీర్, పీర్ సాధిక్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా ముందుకెళ్లాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని సామాజిక సమస్యల పరిష్కారం,అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు,దేశ ఉప ప్రధానిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ,జయంతిని పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వాతంత్ర్యం అనంతరం పలు శాఖల్లో కేంద్ర మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దేశంలోని సమస్యల పరిష్కారానికి తన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.మహనీయుల జీవిత చరిత్రలు నేటి పిల్లలకు,భవిష్యత్ తరాలకు చేరాలంటే ఇలాంటి కార్యక్రమాలు అవసరమని



అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు,వృద్ధులు,చిన్నారుల సంక్షేమం కోసం అన్ని వర్గాల నాయకులు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు.విద్యాపరంగా వెనుకబడిన జిల్లాలో విద్యార్థుల డ్రాప్అవుట్ సమస్యను నిర్మూలించాలని తెలిపారు.సెన్సస్ ప్రక్రియలో భాగంగా మే మొదటి వారం నుంచి గృహగణన చేపడుతున్నామని,వచ్చే ఏడాది జనాభా గణన నాటికి అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని,చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రతి నెల చివరి శనివారం మండలాల వారీగా సివిల్ రైట్స్ డే నిర్వహిస్తామని,ఎక్కడైనా అంటరానితనం ఉంటే విజిలెన్స్ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంబేద్కర్ చౌరస్తా వద్ద నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు,అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తామని,ఇండోర్ స్టేడియం సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ,స్వాతంత్ర్య ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పోరాడినట్లే,జిల్లాలోని సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు. సామాజిక సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ తరఫున పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.అంతకుముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్,ఎస్పీతో పాటు ఇతర అతిథులు,ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య,ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్ పూర్ణ చారి



**పరకాల, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొయ్యడ వేణు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేయడంతో పాటు ఆర్థికంగా సహాయం చేసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కష్టకాలంలో తోడుగా నిలిచిన కౌన్సిలర్ పూర్ణాచారికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అండగా నిలుస్తూ తన దయార్ద్ర హృదయాన్ని చాటుకుంటున్నారని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వేణు కుటుంబ సభ్యులు తండ్రి ప్రభాకర్, తల్లి స్వరూప,అన్న రాజు,నాగరాజు, రామగిరి సత్యం,మరియు పెగడ ధనుంజయ, దాసరి వెంకన్న,వావిలాల రవీందర్, దాసరి రవి, క్యాతం రమేష్, సంఘపురుషోత్తం, సంఘ నరేష్, సంఘ ప్రభాకర్, మంత్రి చక్రపాణి, పిట్ట అనిల్, శ్రీనివాస్, కూర శ్రీధర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను గురుకులం చేయాలి

– జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర డిమాండ్



**వెంకటాపురం, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి) :** చిరుతపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను గురుకులంగా మార్చాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు.ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొమరం భీమ్ కాలని ఆదివాసులతో సమావేశమైన సందర్భంగా సాయి మాట్లాడుతూ.. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలోని చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలను గురుకులం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఉన్నత చదువులు చదవలేక చాలామంది ఆదివాసి బిడ్డలు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ ఆదివాసులు ఉంటారు కాబట్టి వారు పదవ తరగతికి పరిమితం అవుతున్నారని, ఇంటర్మీడియట్ గురుకులం చేస్తే ఆదివాసీ బిడ్డలకు ఉన్నత విద్యకు తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. ఆదివాసి విద్యార్థుల భవిష్యత్తుని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వెంకటాపురం చిరుతపల్లి 1గిరిజన ఆశ్రమ పాఠశాలను తక్షణమే గురుకులంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులు పై చేయిగా నిలవాలని అన్నారు.ఈ సమావేశంలో తాటిలక్మయ్య. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు, సంఘసంస్కర్త, సామాజిక చైతన్యానికి ప్రతీక, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.


ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధన కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలిచిందని తెలిపారు. అలాగే, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,ఆర్ఐ అడ్మిన్ రత్నం,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారికి స్పీకర్ పదవి ఇచ్చి సముచితంగా గౌరవించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశానికి సేవలు అందించిన మహనీయులు విగ్రహాలు జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బీహార్ లోని చిన్న గ్రామంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ దేశానికి కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా తన అమూల్యమైన సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. నేటి తరాలకు డా బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి అభివృద్ధిలో మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఎస్సి అభివృద్ధి అధికారి ఇందిర, కౌన్సిలర్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యులు, బిసి సంగం నాయకులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**పరకాల, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి) :** స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద విగ్రహ ప్రతిష్టపన వ్యవస్థాపక అధ్యక్షులు బొచ్చు అనంతరావు ఆధ్వర్యంలో భారతదేశ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, సామాజిక సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేసిన పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్యసమర యోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల పోరాట యోధుడు.. ఆయన గురించి మనం ఎల్లప్పుడూ ఆయన సిద్ధాంతాలతో ముందుకు సాగాలని కొనియాడారు.

అనంతరం పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మండలం ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కౌన్సిలర్స్ బొచ్చు మాధవిలత జాన్సన్ బొచ్చు సుభద్ర సాల్మన్, పాలకుర్తి శ్రీనివాస్, బొచ్చు శ్యామల బాబురావు, సుధమల్ల రమేష్, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు జెమిని, దుప్పటి సదయ్య, ఆయిలిపెల్లి స్వామి, బండి రాజు, బొచ్చు రాజు, జూపాక దేవమణి, రాజధాని టీ ప్యాలెస్ ఓనర్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం






– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి) :** హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన పార్లమెంట్‌లో దళితుల సమస్యలపై నిరంతరం గళమెత్తి, సుమారు 34 ఏళ్లపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన 2025--26 వార్షిక ఎస్సీ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. హనుమకొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమిపూజ చేయడం సంతోషకరమని, వచ్చే ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతిని మరింత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థుల మధ్య ఉన్న అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితులను పరిశీలించి మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి ఉప ప్రధానిగా ఎదిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా, రక్షణ, వ్యవసాయ తదితర శాఖల మంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించినట్లు గుర్తుచేశారు. దళితుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్మోహన్ తదితరులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హరితహారం చెట్లకు విద్యుత్ షాక్..!

– స్టబ్ స్టేషన్ పనుల పేరుతో చెట్ల నరికివేత..





**పర్వతగిరి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని జమాల్‌పురం క్రీడా ప్రాంగణం పరిసరాల్లో నూతనంగా నిర్మించనున్న స్టబ్ స్టేషన్‌కు సంబంధించిన విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటిన హరితహారం చెట్లను విచక్షణ రహితంగా నరుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జమాల్‌పురం క్రీడా ప్రాంగణం నుంచి గుంటూర్ పల్లి, తండా క్రాస్ రోడ్ వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్ల మధ్యలోనే విద్యుత్ స్తంభాలు నాటుతూ, వాటికి అడ్డంగా ఉన్న చెట్లను భారీగా తొలగిస్తున్నట్లు సమాచారం. అదనంగా, పాత విద్యుత్ స్తంభాలకు పక్కనే వేయాల్సిన కొత్త స్తంభాలను సుమారు 10--12 అడుగుల దూరంలో ఏర్పాటు చేయడం వల్ల అవసరంలేని విధంగా మరిన్ని చెట్లు నష్టపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం గత ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హరితహారం కార్యక్రమం లక్ష్యాలను ఈ చర్యలు ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. చెట్లను కాపాడే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. చెట్ల నరికివేతకు సంబంధించి అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నారా అనే అంశంపై స్పష్టత లేకపోవడం గమనార్హం. స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులు కూడా ఇప్పటివరకు స్పందించలేదు. చెట్ల నరికివేత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముందస్తు అనుమతులు, పర్యావరణ నిబంధనలు పాటించారా అనే అంశాలపై ప్రజలు సమాధానం కోరుతున్నారు. చెట్ల నరికివేతను వెంటనే నిలిపివేయాలి, జరిగిన నష్టంపై పూర్తి స్థాయి విచారణ జరపాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి, విద్యుత్ సదుపాయాల విస్తరణ అవసరమే అయినప్పటికీ, పర్యావరణ పరిరక్షణను విస్మరించకూడదని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



**వర్ధన్నపేట ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. వర్ధన్నపేట మహనీయుల మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాస్ అధ్యక్షులు జన్ను రాములు మాదిగ హాజరై మాట్లాడారు. దేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకుంటూ, ప్రతి గ్రామం, మండలం, జిల్లా స్థాయిలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలం మహనీయుల కమిటీ చైర్మన్ మారపెల్లి ఎల్లయ్య మాదిగ, వైస్ చైర్మన్ కంజర్ల మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య మాదిగ, ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, వర్ధన్నపేట మండలం ఎం పి ఎస్ అధ్యక్షులు ముత్యాల మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ, బిర్రు బిక్షపతి మాదిగ, మండల అధికార ప్రతినిధి, కట్ర్యాల గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముత్యాల సులేందర్ మాదిగ, ముత్యాల సంజీవ మాదిగ, ఎర్ర ప్రేమ్ మాదిగ రాజ్, కొండేటి సంపత్ మాదిగ, రాజు మాదిగ, తుళ్ల రమేష్ మాదిగ, కొండేటి సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఆయన ఆశయాలను కొనియాడుతూ, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

## జిల్లా సేవలకు గుర్తింపుగా రాష్ట్ర పదవి

- టిసిడిఎ స్టేట్ జాయింట్ సెక్రటరీగా పూర్ణచందర్ ప్రమాణ స్వీకారం
- ఘనంగా సన్మానించిన మెడికల్ యూనియన్ సభ్యులు




**వెంకటాపురం,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి) :**

ఏజెన్సీ మారుమూల ప్రాంత ప్రజలకు సుపరిచితుడుగా,గత 30 సంవత్సరాలనుండి వెంకటాపురం మండల కేంద్రంలో సత్యదేవా మెడికల్ స్టోర్ నిర్వహిస్తున్న బచ్చు పూర్ణచందర్ మెడికల్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆయన సేవలకు గుర్తింపుగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ టీటీడీసీఏ భవన్‌లో రాష్ట్ర,జిల్లా నాయకుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మృత్యుంజయ రెడ్డి పట్టు శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.నూతన బాధ్యతలు స్వీకరించిన పూర్ణచంద్రావుకు ములుగు జిల్లా యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మెడికల్ షాపుల యజమానులు బత్తుల నరహరి, ముస్తఫా, వంకాయల రమేష్, డిఎంఎల్ టి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు/నీరుకుళ్ళ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో బాబుజగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నదునూరి రఘు మాదిగ, బాబు జగ్జీవన్ రావు కమిటీ అధ్యక్షులు అర్షం కుమార స్వామి, జూనియర్ లెక్చరర్ హర్షం జనార్దన్, సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్, కొంగరి ప్రశాంత హర్షం రాజేంద్రప్రసాద్ టీచర్ హర్షం దశరథం కొమ్ముల శరత్ మాజీ సర్పంచ్ అర్షం బలరాం, కొడపాక కుమార్ అర్షం మధుకర్, వంగేటి గోవర్ధన్ అర్షం సుధాకర్, నాగరాజు, పొనుగోటి సత్యనారాయణ, మహేందర్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు నీలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హసన్ పర్తి,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హసన్ పర్తిమండలం నాగారం గ్రామపంచాయతీలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ లావణ్య సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మైనారిటీ విభాగం అధ్యక్షుడు అన్వర్ ముఖ్య అతిథులుగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూర్ణ సాయి, చేలువేరు విజయ, పోరెడ్డి సునీత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేలువేర్ అశోక్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారి ద్రాక్షను ఆశీర్వదించిన సోద



**పరకాల, ఏప్రిల్ 05, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ 2వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు లావణ్య – సంపత్ ల కుమార్తె ద్రాక్ష కి నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోద రామకృష్ణ. వారితోపాటు నాయకులు బొచ్చు అనంత్, బొచ్చు జెమిని, ఏకు మనోజ్, బొచ్చు, రమేష్, బొచ్చు శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, బొచ్చు అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్



**వర్ధన్నపేట ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో మరియు రాయపర్తి మండల కేంద్రంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహాలకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు ఎలీషా వెంకటయ్య దంపతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ఒకప్పుడు దళితులపై తీవ్ర వివక్ష కొనసాగిన కాలంలో, జగ్జీవన్ రామ్ గారు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించి, కేంద్ర మంత్రిగా అనేక శాఖలను నిర్వహించడంతో పాటు రక్షణ మంత్రిగా కూడా సుదీర్ఘకాలం సేవలందించారని తెలిపారు. ఆయన ప్రతిభను గుర్తించిన పార్టీ ఉప ప్రధానమంత్రిగా నియమించిందని గుర్తుచేశారు. అలాగే ఆయన కుమార్తెను కాంగ్రెస్ పార్టీ దేశంలో అత్యున్నత పదవుల్లో ఒకటైన లోక్‌సభ స్పీకర్‌గా నియమించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంలో ఆమె సంతకం కీలక పాత్ర పోషించిందని, ఇది చరిత్రలో నిలిచిపోయే సంఘటన అని అన్నారు. జగ్జీవన్ రామ్ గారు దళితుల ప్రాథమిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానేతగా, అణగారిన వర్గాల హక్కులను కాపాడిన నాయకుడిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. దాదాపు 40 సంవత్సరాల పాటు రాజకీయాల్లో కొనసాగుతూ, ఇండో పాక్ యుద్ధం 1971 సమయంలో దేశానికి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఆదర్శ నాయకుడిగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని, జగ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకున్నారు.

## గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆలేరు ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

మాజీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వ ఆస్తి. అలాంటి కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసం చేసినట్లేనని ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ యువ నాయకుడు బలవంతుల అశోక్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరం మరియు ఖండనీయమని అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు.

మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడి క్యాంపు కార్యాలయంపైనే ఇలాంటి దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో సాధారణ ప్రజలకు భద్రత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.

ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం ప్రదర్శించడం అత్యంత గర్హనీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 118 వ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

### ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ సంఘం నాయకులు

ఆలేరు ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొంకూరి కమలాకర్, ప్రధాన కార్యదర్శి వల్దేషి. మహేష్, మాట్లాడుతూ ప్రముఖ భారత స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక సంస్కర్త,దేశ ఉప ప్రధానమంత్రి "బాపూజీ" గా ప్రసిద్ధి చెందిన ఆయన అణగారిన వర్గాల కోసం పోరాడుతూనే కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖ, మంత్రిగా కీలక పాత్రలు పోషించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకమ్మ- వెంకటేష్, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, మామిడాల నర్సింలు, మామిడాలఅంజయ్య, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గంధ మల్ల అశోక్, నర్రా రాజు, బొజ్జ రమేష్, పైస ప్రకాష్, వానరాశి నరసింహులు, గంధ మల్ల రవి, జంగా రాములు, తిప్పారపు మల్లేశం, బొంకూరి రాములు,సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్రే వెంకటయ్య ఖబర్దార్

### కురుమ సంఘం మండల అధ్యక్షులు బండ పర్వతాలు

ఆలేరు ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై అనుచిత వాక్యాలు చేస్తున్న ఆలేరు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కర్రె వెంకటయ్య



ఖబర్దార్ అని కురుమ సంఘం ఆలేరు మండల అధ్యక్షులు బండ పర్వతాలు హెచ్చరించారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో యాదగిరిగుట్ట జడ్పీటీసీగా గెలిచిన నువ్వు ఇప్పుడు కనీసం వార్డు మెంబర్ కూడా గెలువ లేని స్థాయిలో ఉన్న నీకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ గా చిత్తుచిత్తుగా ఓడిపోయావు ఇంకా బుద్ధి రాలేదా నీకు అని ఆరోపణ చేశారు. కురుమలకు సహకరించడానికి ముందుండాలి కానీ అగ్రకులాలు చెప్పే మాటలు విని వారికి తొత్తులుగా మారకూడదు అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో నువ్వేనా మొగోడివి ఎమ్మెల్యేను బాగా వ్యతిరేకిస్తున్నావ్ అన్నారు. ఆపదలో ఉన్నప్పుడు కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సాయం చేస్తున్న వారిని ప్రశ్నించే అధికారం నీకు ఉందా అన్నారు. ఎమ్మెల్యే గురించి మాట్లాడడం మానుకొని కులానికి సహకరించాలని కోరారు. ఇంకొకసారి మాట్లాడితే మీ ఊర్లో కూడా తిరగనీయకుండా చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పిక్క శ్రీనివాస్, కూల నరసింహులు, కుల సిద్దులు, బీజాన భాస్కర్, జూకంటి సంపత్, మల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహ ముందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ్ స్వామి, మండల అధ్యక్షుడు ముద్దుపాక కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, నాయకులు కేశవులు ,మైసయ్య, శ్రీను ,రత్నాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర కీలకం

గరిడేపల్లి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి): దేశ నిర్మాణంలో మహోన్నత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,సిఐ చరమంద రాజు కొనియాడారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారనీ అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో సక్రియంగా పాల్గొని,బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారనీ తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధికి కీలకమైన పలు శాఖల్లో కేంద్ర మంత్రిగా సేవలందించారని ముఖ్యంగా వ్యవసాయం,రక్షణ,కార్మిక రంగాల్లో ఆయన చేసిన సంస్కరణలు దేశ పురోగతికి పునాది వేశారన్నారు.సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి విశేషమని దళితుల అభ్యున్నతి కోసం,వారి హక్కుల సాధన కోసం ఆయన నిరంతరం పోరాడారని గుర్తు చేశారు.ఆయన ఆలోచనలు మరియు విధానాలు



సమానత్వ సమాజ నిర్మాణానికి దోహదపడ్డాయి,రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో దేశ భద్రతను బలోపేతం చేయడంలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.ఆయన నాయకత్వంలో భారత సైన్యం మరింత శక్తివంత మైందని,దేశ సమగ్రతను కాపాడడంలో ఆయన చూపిన దృఢ సంకల్పం ప్రజల విశ్వాసాన్ని పొందిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ చలికంటి నరేష్,గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్, జగ్జీవన్ రావు కమిటీ మెంబర్స్ మాజీ సర్పంచ్ కడప దేవదానం, మాజీ ఎంపిటిసి బల్దూర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భారత చరిత్రలో ధ్రువతార బాబు జగ్జీవన్ రామ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ): భారత రాజకీయ చరిత్రలో ధ్రువతార, అణగారిన వర్గాల ఆశాదీపం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. జగ్జీవన్ రామ్ 119వ, జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున ఆ మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు

బీహార్‌లోని ఒక పేద కుటుంబంలో జన్మించిన బాబుజీ వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారన్నారు.అంటరానితనం నిర్మూలనకు, దళితుల, వెనుకబడిన వర్గాల సాధికారతకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అన్నారు.బాబుజీ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైననాయకుడు కాదు,ఆయన ఒక సామాజిక విప్లవకారుడన్నారు.

సుమారు 32 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసి, అత్యధిక కాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డు ఆయన సొంతం అని అన్నారు.రక్షణ మంత్రిగా 1971 భారత్-పాక్ యుద్ధంలో మన దేశానికి అఖండ విజయాన్ని



అందించడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు

దేశం ఆహార సంక్షోభంలో ఉన్నప్పుడు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా భారతదేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించారు.నేడు మనం అందరం అనుభవిస్తున్న సామాజిక న్యాయం వెనుక బాబుజీ వంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయన్నారు.ఆయన చూపిన బాటలోనడుస్తూ సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ,కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి నవీన్,డాక్టర్ జాడి రాజు, మొండికత్తి లింగయ్య, పలు కులసంఘాల నాయకులు,కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నాంపల్లి, ఏప్రిల్,05(ప్రజా జ్యోతి): దేశ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు నాంపల్లి మండల కేంద్రంలో వైభవంగా జరిగాయి. ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో ఒక విశిష్ట స్థానం ఆయనది. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, న్యాయం మరియు సామాజిక సమగ్రత కోసం నిరంతరం పోరాడారు. ఆయన ఆలోచనలు మరియు సేవలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని మనం సంకల్పిద్దాం. ఆనాటి అసమానత కుల వ్యవస్థని వ్యతిరేకించిన మహానుభావుడని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, సమాజంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుషిపాక



నరసింహ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం చైర్మన్ ఈదే శేఖర్, అడ్వకేట్స్ కోరె కిషన్, కోరె శ్రీనివాస్, ఉపాధ్యాయులు గాదెపాక వేలాద్రి, తిరుమణి శ్రీనివాస్, ఉద్యోగస్తులు కోరె యాదగిరి, కోరే అశోక్,గాదెపాక శ్రీరాములు, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, ప్రజా సంఘాల నాయకులు గిరి స్వామి, సుదర్శన చారి, రాజు, సురేందర్,రాంబాబు, గాదెపాక సంజీవ, కొండల్, గాదెపాక ప్రవీణ్, పెరుమాండ్ల వెంకటయ్య, ఏదుళ్ళ యాదగిరి, నరేష్, ప్రశాంత్, గద్దం అంజి, యాదయ్య నాయకులుపాల్గొన్నారు.

## కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి: కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం

ఆత్మకూర్ ఎం మార్చ్ 5. (ప్రజా జ్యోతి) గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి



చెందిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై జరిగిన దాడిని ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన గుండా రౌడీలు క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల్లో అభివృద్ధి,ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం సరికాదన్నారు. 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ కృషిని గుర్తించి ప్రతి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆయన ఫోటో పెట్టి గౌరవించాలని హితవు పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో అయితే రేవంత్ రెడ్డి స్థితి భిన్నంగా ఉండేదని వ్యాఖ్యానించారు.

పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనబెట్టి కేసీఆర్ కుటుంబం అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీపై దృష్టి పెట్టడం వారి చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పాలనలో అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయితే కేసీఆర్ శాంతియుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించారని తెలిపారు.

ఇకపై బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు లేదా కార్యకర్తలను కేసులతో ఇబ్బంది పెట్టే చర్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా నిలబడలేదని కూడా వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, లోడి శ్రీనివాస్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, నాతి రాజు గౌడ్, గట్టు శంకర్, వార్డు మెంబర్ విశాల్, కోరే బీరప్ప, మజ్జిగ రాంబాబు, బూడిద వెంకన్న, లోడి మధు, కదిరే దశరథ, కొమ్మరాజుల శ్రీను, పంజాల రాజు, మల్గ క్రాంతి, నాతి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వాయిలసింగవరం గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల కార్యక్రమం

### డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

అనంతగిరి ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో దివంగత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఉప ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు, నేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, గుండ్లపల్లి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణు, మేళ్ళచెర్వు జకరయ్య, మేళ్ళచెర్వు వీరబాబు,మేళ్ళచెర్వు యేసు,ఆకారపు కిరణ్ ,నేరెళ్ళ నాగేశ్వరరావు, బుర్రా వెంకటేశ్వర్లు, మేళ్ళచెర్వు జ్ఞానసుందర్, గ్రామ పంచాయితీ సిబ్బంది విజయ్ ,సతీష్, నాగరాజు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## 28 వార్డులో ప్రజలకు ఇబ్బందికిరంగా మారిన స్క్రాప్ షాపుని వెంటనే తొలగించాలి 28 వార్డు కౌన్సిలర్

భువనగిరి,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని, 28వ,వార్డు లో మెయిన్ రోడ్డు పై ఇబ్బంది కరంగా ఉన్న స్క్రాప్ షాపును వెంటనే తొలగించాలని మున్సిపాలిటీ చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ కు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్,ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ మెయిన్ రోడ్డుపై ప్లాస్టిక్ డబ్బాలు. ఇనుప సీకులు, ఇతర పనికి రాని వస్తువులను పెట్టి ప్రజలకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అదే విధంగా రోడ్డు కు అడ్డంగా అన్ని పాత సామాన్లు పెట్టేసి ప్రజలను రాకుండా చేస్తున్నారని గతం లో షాపు తొలగించాలని కాలనీ వాళ్ళు ధర్నా కూడ నిర్వహించారని గుర్తు చేసారు.కావున 28,వ వార్డు ప్రజలతో పాటు పట్టణ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న స్క్రాప్ షాపును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తంగళ్లపల్లి లక్ష్మణచారి,ఎల్లేటి శివారెడ్డి తాడేం,పాండు,పొట్టబత్తిని సుదర్శన్,పోత్నక్ సన్నీ,కరిపె సురేష్,కుసుమ సాయితేజ పరమేష్,భగత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

### బార్ అసోసియేషన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కోదాడ టౌన్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి): బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉప ప్రధానిగా దేశ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని అన్నారు. నిరుపేదల పక్షపాతి అని, సామాజిక సమానత్వం కోసం నిరంతరం శ్రమించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాది చింతకుంట్ల రామిరెడ్డి, ట్రెజరర్ కూడా వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాస్ నాయుడు,చలం, పెద్దబ్బాయి, న్యాయవాదులు ప్రసాద్, వెంకటేష్, బాలాజీ, గంధం శ్రీకాంత్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

### కోట మైసమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

కోదాడ టౌన్,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లి ఆలయ ఏడవ వార్షికోత్సవాన్ని కమిటీ సభ్యులు ఆదివారం కనుల పండువగ నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తిరొక్క పూలతో అందంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున



తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షంతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు జరిపారు. అనంతరం కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొడ్రాయి పునః ప్రతిష్ట కమిటీ కమిటీ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వేముల రామయ్య, ఉపాధ్యక్షులుగా భీమయ్య, గంధం పాండురంగారావు, చింతల లింగయ్య, ఆలేటి చిన్న సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కోటా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిలు మంచి కంటి జనార్దన్, లచ్చి మల్ల రామ్మోహన్, మాదాల ఉపేందర్, కోశాధికారిగా కోటగిరి వెంకటనారాయణ, ప్రదన సలహాదారులుగా సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, పందిరి సత్యనారాయణ, సుంకర నాగయ్య తదితర కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## గురువు సిలువేరు సైదయ్య జీవిత చరిత్ర బుర్రకథ ఆవిష్కరణ

అనంతగిరి ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో భగవద్గీత మందిరంలో గురువు సిలివేరు సైదయ్య లక్ష్మినరసమ్మల జీవిత చరిత్రా బుర్రకథ పుస్తకావిష్కరణ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి రచయిత రిటైర్డ్ ఎండిఓ పుప్పాల కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు కంప్యూటర్ యుగాలు జానపద కళారూపమైన బుర్రకత రూపంలో గురువు సైదయ్య దంపతుల జీవిత చరిత్ర రావడం గొప్ప విశేషం అన్నారు. అనంతరం మాట్లాడుతూ గురువు సైదయ్య ఉపనిషత్తులు భగవద్గీత బోధనను అనర్గళంగా గంటలకు బోధించేవారని ఆయన చరిత్రను ప్రజలకు తెలిసే విధంగా బుర్రకథ రూపంలో రూపొందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిలువేరు సాహితి కళాపీఠం అధ్యక్షుడు సిలివేరు లింగమూర్తి,ఎస్ చంద్రశేఖర్, లింగయ్య,గురునాథం,కళావతి,భారతమ్మ,గీత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ గారు బడవు, బలహీన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా. జి. వాణి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం మహిళలకు గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. ఆయన చూపిన విలువలు, పట్టుదల, సేవాస్ఫూర్తి మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాల వైపు ముందుకు సాగేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి. రాంబాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా. జి. వాణి, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా. రాథోడ్‌తో పాటు వివిధ విభాగాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వడగండ్ల వర్షం బీభత్సం

## సిరికొండలో రైతుల కష్టాలు నేలమట్టం













**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 5 (ప్రజా జ్యోతి )** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో ప్రకృతి కోపం రైతుల కష్టాన్ని కళ్లముందే కూల్చేసింది. శనివారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వర్షం తాటిపల్లి గ్రామాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట ఒక్కసారిగా కురిసిన వడగండ్ల వానతో నేలమట్టమై రైతుల ఆశలు చెదిరిపోయాయి. గ్రామంలో సుమారు 650 ఎకరాల్లో వరి ధాన్యం నేలరాలిపోయిందని ఉప సర్పంచ్ దేవేందర్ తెలిపారు. చేతికొచ్చే పంట నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ... కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇదే పరిస్థితి మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా నెలకొంది. చీమన్‌పల్లి గ్రామంలో 80 ఎకరాలు, పందిమడుగు గ్రామంలో 30 ఎకరాలు, పెద్ద వాల్గోట్‌లో 250 ఎకరాలు, కొండూరు గ్రామంలో 200 ఎకరాల్లో వరి పంట నష్టపోయింది. అలాగే సర్‌పల్లి తాండాలో కూడా దాదాపు 50 శాతం వరి పంట దెబ్బతిన్నట్లు సర్పంచ్ చందర్ వెల్లడించారు. సిరికొండ వ్యవసాయ అధికారి టి. నర్సయ్య అందించిన వివరాల ప్రకారం మండలంలో మొత్తం సుమారు 1210 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా. పంట నష్టంతో ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్న రైతులు... ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి తగిన నష్ట పరిహారం అందించాలని వేడుకుంటున్నారు. ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్

# జయంతి వేడుకలు: సర్పంచ్ ధర్మ తేజ



**బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఉప సర్పంచ్ పరమేష్ పంతులు ముఖ్య అతిథులుగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు చీదరి బాలకృష్ణ, పార్టీ నాయకులు గాండ్ల సంతోష్ కుమార్, దులిగి ఎల్లప్ప, గొల్ల సాయిలు, మొండి గంగారం తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి



**ఆర్మూర్ ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి** ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామంలో భారత మాజీ ఉప ప్రధాని అయినా బాబు జాగ్జీవన్ రాం 118 జయంతి కార్యక్రమం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అలాగే మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బాబు జగజీవన్ రామ్, భారతదేశానికి చెందిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు రాజకీయ నాయకుడు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం లోని చంద్వా గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనకు విద్య మీద ఆసక్తి ఎక్కువగా ఉండేది. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. దళితుల హక్కుల కోసం ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వంలో ఆయన అనేక ముఖ్య పదవులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఆయన జయంతిని జరుపుకుంటారు. బాబు జగజీవన్ రామ్ మనకు సమానత్వం సేవా భావం నేర్పిన మహానుభావుడుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పల గణేష్,ఉప సర్పంచ్ దార్ల సుసేన్ కుమార్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుకన్య,వార్డ్ మెంబెర్స్ ,గ్రామ వీడిసి సభ్యులు, మాజీ సర్పంచులు. ఎంపిటిసి లు,వివిధ కుల పెద్దలు,మాదిగ కుల సంఘ పెద్దలు మహేష్, బాజీరావు, గంగాధర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఘనంగా

# బాపూ జగ్జీవన్ రావ్ జయంతి మహోత్సవం





**ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 5** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని శ్రీ బాపూ జగ్జీవన్ రాం గారి జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శక్కర్ నగర్ చౌరస్తా వద్ద విస్తృతంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ వికాస్ మహత్ గారు హాజరై, బాపూ జగ్జీవన్ రాం గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ, సామాజిక సమానత్వానికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారు:చైర్మన్ తుమ్ పద్మ శరత్ రెడ్డి వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్ గంగాధర్ పట్వారి ఏసీపీ శ్రీనివాస్ ఎమ్మార్వో విట్టల్ జాదవ్ కృష్ణ.జై కిషోర్ కుమార్ నాగయ్య, నాగనాథ్, నాగేశ్వరరావు సీఐ వెంకటనారాయణ అలాగే కార్యక్రమంలో:ఎమ్మార్పీఎస్ నాయకులు పి. పాపారావు, గంగా శంకర్, అంకుదాముబిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్ కౌన్సిలర్ లంక రవి, గొర్రెల గంగారం బీజేపీ నాయకుడు బాలరాజ్ విగ్రహ కమిటీ సభ్యులు మందుగుల విద్యాసాగర్, జియారి నాగయ్య, బండారి యాదగిరిమరియు ఇతర ప్రముఖులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బాపూ జగ్జీవన్ రాం గారు సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలు అపారమని, ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

## రాత్రి కురిసినవడగళ్ల వానకు

# చేతికొచ్చిన పంట రాలిపోయే అప్పుల ఉబిలో కౌలు రైతులు





**ప్రజా జ్యోతి. బోధన్ మండలం. ఏప్రిల్ 5** నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ పరిధిలోని పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే షకీల్ మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి పంటలను పరిశీలించడం జరిగింది. సాలూర మండలం.హున్స ఖాజాపూర్ మందర్న గ్రామాలలో వరి మామిడి మొక్కజొన్న పంటలు భారీగా నష్టపోయాయి అకాల వర్షంతో రైతులను నిండా ముంచేసింది. కోత దశలోకి వచ్చిన వరి పంట మొత్తం నెలకొరిగింది. వరి రైతులు మాకు ఉరి మిగిలింది అని అంటున్నారు ఆరుగాలం పండించిన పంట చేతికి రాకుండా పోయిందని రైతులు ఆత్మహత్య చేసుకుంటామని అంటున్నారు తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని రైతులు గగ్గులు పెడుతున్నారు. సుమారు 1000. ఎకరాలకు పైగా రాళ్లవానకు పంట దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చేతికొచ్చిన పంట నష్టపోయిందని అప్పులు తిరుద్దామనుకునే సమయానికి రైతులకు కన్నీళ్లు మిగిలాయి రైతుల ఆశలపై అకాల వర్షం పిడుగుల రాళ్ల వర్షం పడడంతో పంట నష్టపోయింది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బోధన్ ఎమ్మెల్యే శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గారు రైతులపై దయవుంచి మాకు తగిన న్యాయం చేయాలని వారు అంటున్నారు.

# వడగళ్ల వాళ్ళతో పంట నష్టం

## అయోమయంలో రైతన్న





**దర్పల్లి:ఏప్రిల్/5(ప్రజా జ్యోతి)** ధర్పల్లి మండలంలోని పలు గ్రామాలలో రాత్రి కురిసిన వడగళ్ల వాన కారణంగా రైతులకు భారీ నష్టం జరిగింది. వరి పంట పొలాలు, మామిడి తోటలు, కరెంటు తీగలు ట్రాన్స్ఫర్ తీవ్రంగా దెబ్బతిన్నాయి సేన్ల మీద ,కృష్ణ మందిర్, ఏరియా, తమ్మలోడీ బాగు, దుబ్బాక తోవ, రేకులపల్లి తోవ, దమ్మన్నపేట తోవ, డీబీ తాండ, మరియా తండా, బేలియ తండా, ఇంద్ర నగర్ తాండ, గోవిందపల్లి, రామడుగు, ధర్పల్లి మండల ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాము. అలాగే స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పంట నష్టం అంచనా వేయించి, రైతులకు తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు

## ధర్పల్లి నూతన ఎస్సైగా

# బాధ్యతలు స్వీకరించిన వినయ్




**దర్పల్లి: పిబ్రవరి/ 5(ప్రజా జ్యోతి)** దర్పల్లి ఎస్ ఐ శ్రీనివాస్ సెలవుపై వెళ్లగా నిజామాబాద్ నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఐ కే. వినయ్ ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు మా బాధ్యత ఎవరైనాఆటంక కలిగిస్తే చర్యలు తప్పవుయువత సన్మార్గం లో నడవాలి, మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా మంచిగా పై చదువులు చదువుకోవాలని మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని మాకు దొరుకుతె కేసులు తప్పవని అన్నారు.

## జగ్జీవన్ రామ్ మాజీ

# ఉప ప్రధాని సంఘసంస్కర్త

## పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 05( ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎండ్రియాల్ గొలుసు చోరీ కేసును ఛేదించిన తాడ్వాయి పోలీసులు

– ఆన్‌లైన్ ఆటల వ్యసనమే దొంగతనానికి కారణం – సీసీ కెమెరాల సాక్షిగా దొరికిపోయిన గొలుసు దొంగ

– కత్తితో బెదిరించి దోచుకున్న నిందితుడు అరెస్ట్ – బంగారు గొలుసు స్వాధీనం – ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ రావు

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 05. (ప్రజాజ్యోతి)** గురువారం ఉదయం సుమారు 4:00 గంటల సమయంలో, బాణాల అనసూయ అనే మహిళ తన ఇంటి ముందు పనులు చేస్తుండగా,ముఖానికి మాస్క్ ధరించిన ఓ వ్యక్తి కత్తితో బెదిరించి ఆమె మెడలోని సుమారు 3 తులాల బంగారు గొలుసును తెంపుకుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

ఈ కేసులో జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్.శ్రీనివాస రావు పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలకు సదాశివనగర్ సి.ఐ బి. సంతోష్ కుమార్, తాడ్వాయి ఎస్.ఐ వై. నరేష్ మరియు సిసిఎస్ఎస్.ఐ ఉస్మాన్ బృందాలను తయారుచేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను మరియు ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, నిందితుడు అదే గ్రామానికి చెందిన బాణాల



తిరుపతి రెడ్డిగా గుర్తించి, ఆదివారం క్రిష్ణాజివాడి బస్‌స్టాండ్ వద్ద గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇట్టి నిందితుని విచారించగా, నిందితుడు జల్సాలు, ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసై డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైనాడు. నిందితుడు పక్క ప్లాన్ ప్రకారం గొలుసు దొంగతనం చేయాలని నిర్ణయించుకొని దొంగతనం చేసినాడు అని విచారణలో తేలింది.

**నిందితుని వివరాలు:**



బాణాల తిరుపతి రెడ్డి (తండ్రి) గోపాల్ రెడ్డి, తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామానికి చెందినవాడు. నిందితుని వద్ద నుండి స్వాధీనం పరచుకున్నవి: 1.సుమారు 30 గ్రాముల బరువు గల రెండు వరుసల బంగారు పుస్తెల తాడు (రెండు ముక్కలు). 2. నేరానికి ఉపయోగించిన కత్తి మరియు ముఖానికి కట్టుకున్న స్కార్ఫ్. 3. నిందితుడు ధరించిన దుస్తులు: రెడ్ కలర్ టీ–షర్ట్, లైట్ గ్రే కలర్ షర్ట్, ప్యాంట్ మరియు నేర సమయంలో ధరించిన నలుపు స్కార్ఫ్.ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వంటి వ్యసనాలు యువతను అప్పుల ఊబిలోకి నెట్టి, చివరికి వారిని నేరస్థులుగా మారుస్తున్నాయి. క్షణికమైన ఆశ కోసం అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చడానికి దొంగతనాలు వంటి దారి తప్పే పనులు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును జైలు పాలు చేసుకోవద్దని పోలీసులు హెచ్చరించారు. కేవలం యువత మాత్రమే కాకుండా, పిల్లల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వ్యవహార శైలిని, వారి ఖర్చులను మరియు ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించడం తమ బాధ్యత అని పోలీసులు తెలిపారు.కేసును అత్యంత వేగంగా ఛేదించిన సదాశివనగర్ సి.ఐ సంతోష్ కుమార్, ఎస్.ఐ లు నరేష్, ఉస్మాన్ మరియు కానిస్టేబుళు ఇర్ఫాన్, సమ్రాట్, దేవిచంద్, శ్రీకాంత్, గణపతి, మైసయ్య, రవి (సిసిఎస్)లను జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర అభినందించారని ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.

# సవాళ్లను ఎదుర్కొనే ధైర్యమే నాయకత్వ లక్షణం

– ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు
– జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్దిపేట, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి):** నాయకత్వం అంటే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే గుణం అవసరమని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజీఆర్ చౌరస్తా వద్ద బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి సామాజిక న్యాయం సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వంలో అనేక కీలక శాఖలకు మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసి దేశ అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యమే నిజమైన నాయకత్వ లక్షణమని తెలిపారు. బి. ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, రిజర్వేషన్ విధానాన్ని అమలు చేసి సమాన అవకాశాలకు మార్గం సుగమం చేసిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, షెడ్యూల్డ్ కులాల నిధుల వినియోగాన్ని వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా బీజీఆర్ సంక్షేమ సంఘం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ సదానందం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి హమీద్ తదితరులు, అలాగే పలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన జాగ్జీవన్ రామ్

– తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి
– తుక్కాపూర్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకల నిర్వహణ





**తొగుట, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** అణగారిన వర్గాల అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను ఆదివారం తొగుట మండలం తుక్కాపూర్ లో గల జాగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి దేశానికి ఆదర్శమని, బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలో దళిత కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుతూ విద్యార్థి దశలోనే నాయకత్వం వహిస్తూ నాయకునిగా ఎదిగారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ అనేకసార్లు జైలుకు వెళ్లారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అతి చిన్న వయసులో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధాని గా పనిచేశారని, స్వాతంత్రం వచ్చాక దేశంలో ఆకలి చావులు ఎక్కువగా ఉన్న సమయంలో ఇందిరా గాంధీ తెచ్చిన విప్లమాత్మక నిర్ణయాలతో ఏకీభవించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసి దేశంలో ఆకలి చావులను అరికట్టేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఇందిరా గాంధీ పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ ను విడదీసిన సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు. ఒక మంత్రిగా జీవితంలో ఉన్నతమైన గౌరవం బాబు జగ్జీవన్ రామ్ కు దక్కిందన్నారు. భారతదేశంలో అంటరానితనాన్ని అనేక రుగ్మతలను ఒక్క విద్య వల్లనే అరికట్టవచ్చన్నారు. భారతదేశంలో దళితుల ఐక్యతకు కాంగ్రెస్ పార్టీ యే పని చేసిందని రేపటి రోజు కూడా దళితుల బాగుకోరేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం పోరాడారని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల వెంకట్, జిల్లా అధ్యక్షులు కృష్ణ, గ్రామ అధ్యక్షులు బాబు, రాజు, స్వామి, పరశురాం, శేఖర్, కొండల్ రెడ్డి, అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగమిత్ర జాబ్ మేళాను

# యువత సద్వినియోగం చేసుకోవాలి

– తొగుట ఎస్సై రవికాంత్ రావు



**తొగుట, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** త్వరలో నిర్వహించబోయే సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తొగుట ఎస్సై రవికాంత్ రావు సూచించారు. ఆదివారం తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఎస్సై మీడియాతో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సిద్దిపేట పోలీసు కమిషనర్ సహకారంతో నిర్వహించనున్న సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళా ఈ నెలలోనే ఉంటుందని, గ్రామ పోలీస్ అధికారులు తమ తమ గ్రామాలలోని నిరుద్యోగ యువతీ యువకులు క్యూఆర్ కోడ్ లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. తమ ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలను ఎంచుకోవచ్చుని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సామాజిక బాధ్యతగా యువతకు అండగా నిలవాలనుకునే మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం కావాలని, ఆసక్తి గల సంస్థలు పోలీసులను సంప్ర దించాలని సూచించారు. మండలంలో ఉన్న నిరుద్యోగ యువకులు ఇట్టి అవకాశాన్ని సధ్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌక దుకాణాల పనితీరు ఆదర్శం కలెక్టర్

– రేషన్ షాపుల బియ్యం తూకాల పరిశీలన
– నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం
– అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ పంపిణీ
– జిల్లాలో 520 రేషన్ దుకాణాలు
– పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా,
సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు
– ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, గందరగోళానికి లోనుకాకుండా,
ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే (03) రేషన్ సరుకులను పొందాలి
– ఏప్రిల్, మే, జూన్ (3) నెలల రేషన్ సరఫరా – ఈ నెల 30 వరకు పంపిణి
– మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 05:** మెదక్ జిల్లాలో చౌక దుకాణాల పనితీరు ఆదర్శంగా ఉందని నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం క్షేత్రస్థాయిలో కనపడుతుందని,పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శ కంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని ప్రజలు ఎలాంటి వదంతులు అసత్య ప్రచారాలు నమ్మకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే మూడు నెలల రేషన్ ఈ నెల 30 వరకు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పత్తి నగర్ ప్రాంతంలో షాప్ నెంబర్ -04 చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, పౌరసరఫరాల ఇన్స్పెక్టర్ నరసింహులు, సిబ్బంది నాగరాజు, తో కలిసి ఆదివారం ఆమె పరిశీలించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టాక్ ను తూకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్

# ఆశయాల సాధనకు కృషి చేయాలి



**సిద్దిపేట, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) :** బాబు జగజ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత అని కాంగ్రెస్ పార్టీ నియోజక ఇంచార్జి పూజల హరికృష్ణ కొనియాడారు. సిద్దిపేట పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పలు కీలక శాఖలకు మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలందిస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా దోహదపడ్డారని తెలిపారు . ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,కలీముద్దీన్ అహ్మద్,మార్క సతీష్,దాస అంజన్న,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజల గోపిక్రిష్ణ,అర్బన్ అధ్యక్షులు బిక్షపతి,ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### చల్లారం బాలవ్వ ట్రస్ట్

# ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నంగునూర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):-** మండలం తిమ్మయి పల్లి గ్రామంలోని రెడ్డి కాలనీలో చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం రమ్య -సుధాకర్ రెడ్డి ఆదివారం రోజు బాటసారుల దహార్తిని తీర్చడానికి వారి సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు పాల్గొని మాట్లాడుతూ శ్రీ బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం సుధాకర్ రెడ్డి గ్రామంలో చేస్తూ చేస్తున్న సేవలు అభినందనీయమని, చలివేంద్రం ఏర్పాటుతో ఎండాకాలం దృశ్య బాటసారు లకు ఎంతగానో ఉపయోగపడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి ఫౌండేషన్ చేత మిత్రునికి చేయూత



**కొండపాక ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి):-** కుకునూరుపల్లి మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ 2006 బ్యాచ్ మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య మిత్రుడు స్వామికి ఆర్థిక సహాయం అందించారు. మత్పల్లి గ్రామానికి చెందిన స్వామి అనారోగ్యంతో మంచానికే పరిమితమవడంతో, మిత్రులు రూ. 25,000 నగదు మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు రీప్పల స్వామి మాట్లాడుతూ, మిత్రుల సహకారం అభినందనీయం అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. స్వామి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్వామి తనకు అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీప్పల స్వామి, చినరాజు, కిషన్, బుపాలు, నాగరాజు, ప్రభాకర్ రాజు, కోలా వెంకటేష్, ఎండీ హమీద్, బోనాల స్వామి, మహేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వానికి కట్టుబడాలి

– మున్సిపల్ ఛైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



**సిద్దిపేట, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి)** బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని మున్సిపల్ ఛైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు. భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సిద్దిపేట బీజీఆర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమతా దివస్ లో ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉన్న వివక్షలను తొలగించి సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిలర్ నాయిని చంద్రం, బీఆర్ఎస్ నాయకులు వంగ తిరుమల్ రెడ్డి, కనకయ్య, పోచబోయిన శ్రీహరి యాదవ్, జువన్న కనకరాజు, లక్కరసు ప్రభాకర్ వర్మ, బయ్యారి ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

### మతపరమైన

# ప్రదేశాన్ని అవమానించడం సరికాదు

– మెదక్ మిల్లీ అసోసియేషన్ తీవ్రంగా ఖండన

**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 05 :** మెదక్ లో జరిగిన ఘటనను మెదక్ మిల్లీ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. మతపరమైన ప్రదేశాన్ని అవమానించడం ద్వారా శాంతియుత వాతావరణాన్ని భగ్నం చేయడానికి చేసిన ఈ ప్రయత్నం అత్యంత దురదృష్టకరం మరియు ఖండించదగినది. ఇస్లాం మతం ఎల్లప్పుడూ శాంతి, సహనం మరియు పరస్పర గౌరవాన్ని బోధిస్తుంది. ఇలాంటి అసాంఘిక చర్యలకు ఇస్లాంలో ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానం లేదు. మతపరమైన ప్రదేశాలు, విశ్వాసాలు పట్ల గౌరవం ప్రతి పౌరుడి బాధ్యతగా మేము భావిస్తున్నాము. ఇలాంటి ఘటనలు సమాజంలో ద్వేషాన్ని పెంచి, సామాజిక ఐక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో శాంతి, సౌహార్దాన్ని కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వదంతులను నమ్మకుండా శాంతిని కాపాడాలని మనవి చేస్తున్నాము.

### ఘనంగా బాబు

# జగ్జీవన్ రావు జయంతి వేడుకలు





**నంగునూర్,ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి):-** స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను మండల పరిధిలోని పాలమాకుల గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బాబు జగ్జీవన్ రావు జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బాబు జగ్జీవన్ రావు విగ్రహం నికి పూలుమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య సర్పంచ్ ఓజల్ ఉప సర్పంచ్ చంద్రం వార్డ్ మెంబర్లు రవి వేణు చక్రవర్తి ఐలయ్య బుచ్చయ్య గంగుల రవి అశోక్ రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యాలాల వైన్స్ షాపులో అర్ధరాత్రి చోరీ

- రేకుల షెడ్డు తొలగించి లోపలికి దిగిన దొంగలు
- రక్తపు మరకలతో ఒకరికి గాయం







**యాలాల (ఏప్రిల్5) ప్రజాజ్యోతి :** యాలాల మండల కేంద్రంలో అర్ధరాత్రి చోరీ ఘటన కలకలం రేపింది.మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఎస్-ఎల్వీ వైన్స్ షాప్‌లో ఆదివారం రాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.షాప్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం,ఇద్దరు దొంగలు ముందుగా షాప్ పైభాగంలో ఉన్న ఇనుప రేకును కోసి లోపలికి ప్రవేశించారు. లోపలికి దిగుతున్న సమయంలో ఒక దొంగకు గాయం కావడంతో అక్కడున్న కూలర్‌పై రక్తపు ఆనవాళ్లు కనిపించాయి. అనంతరం దొంగలు నగదు కోసం షాప్‌లో వెతికి గల్లాలో ఉన్న సుమారు రూ.5 వేల చిల్లరను అపహరించారు. అదేవిధంగా రెండు క్వార్టర్ మద్యం బాటిల్స్‌తో పాటు ఒక స్పీకర్‌ను కూడా తీసుకెళ్లారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ సేకరించారు. అక్కడ లభించిన రక్తపు ఆనవాళ్లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తూ దొంగల గుర్తింపు కోసం చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళనకు దారితీసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్

- డాక్టర్ చంద్రప్రియ అనిల్
- బంట్వారంలో ఘనంగా బాబు గజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**బంట్వారం ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని డాక్టర్ చంద్రప్రియ అనిల్ అన్నారు, మండల కేంద్రంలోని ఆదివారం అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి డాక్టర్ చంద్రప్రియా అనిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,, ఆణగారికిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు దోరేటి సుధాకర్, ఉపాధ్యక్షులు రాములు కార్యదర్శి రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి కృష్ణ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ వెంకటేశం, నాయకులు మర్పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు యాదగిరి, ఆశయ్య, రమేష్, ఆనందం, బాబు రావ్, భరత్ కుమార్, యస్వంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రమును ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** ఒక గ్లాసు చల్లని నీరు??ఇవ్వడం అంటే,ఒక మనిషి ప్రాణాన్ని కాపాడినట్టే,చలివేంద్రం ఏర్పాటు మానవత్వానికి ప్రతీక అని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.ప్రజల దాహం తీర్చేందుకు మరియు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నల్లగండ్ల డివిజన్ నాయకులు మల్లికార్జున్ యాదవ్ (దయాకర్) ఆధ్వర్యంలో ఒకే రోజు నల్లగండ్ల సర్కిల్,గోపనపల్లి నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చలివేంద్రం అనేది మన సంస్కృతిలో సేవా భావానికి ప్రతీక,ఎండల కాలంలో దాహంతో అలమటించే ప్రజలకు ఉచితంగా చల్లని నీటిని అందించడం ఒక మహత్తరమైన పుణ్యకార్యం,ఇది కేవలం నీళ్లు ఇవ్వడం మాత్రమే కాదు---మనసులోని మానవత్వాన్ని పంచుకోవడం అని అన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు ప్రతి డివిజన్ లో చలివేంద్రం ఏర్పాటు చేసి,ప్రతి హృదయంలో సేవా భావం పెంచి,ప్రతి మనిషికి నీరు అందించి మనసులను గెలుచుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు సురేందర్,రాజు నాయక్,వెంకటేష్ నాయక్,హనుమంతు,శివ గౌడ్, యాదగిరి, బాలకృష్ణ,విజేందర్ రెడ్డి,జగదీష్,భరత్,రమేష్ యాదవ్,భాస్కర్ చారి,జయసాయి, సతీష్, తిరుమల,రాజు,శ్రీను,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ సందేశం నేటి యుగానికి పునరుత్థాన దర్శనం



**నాగారం, ఏప్రిల్ 05, ప్రజాజ్యోతి :** త్యాగం ద్వారా ప్రేమ, పునరుత్థానం ద్వారా ఆశ మానవాళికి మార్గదర్శకమైన ఈస్టర్ పండుగ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది క్రైస్తవులు అత్యంత పవిత్రతతో, భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈస్టర్ పండుగ కేవలం ఒక ఆచారపరమైన వేడుక మాత్రమే కాదు; ఇది మానవజాతికి ఆశ, ప్రేమ, క్షమ, పునరుజ్జీవనానికి ప్రతీకగా నిలిచే మహత్తర సందేశాన్ని అందించే ఆధ్యాత్మిక సందర్భం. ఈస్టర్ అనేది యేసుక్రీస్తు శిలువపై మరణించి, మూడవ రోజు పునరుత్థానమై మానవాళికి జీవం, ధర్మం, సత్యం అనే విలువలను మళ్లీ గుర్తుచేసిన దినంగా గుర్తించబడుతుంది. ఈ పండుగలోని అసలు సారం కేవలం పండుగ జరుపుకోవడంలో కాకుండా, మన జీవితాలను మార్చే ఆలోచనలను గ్రహించడంలో ఉంది. ఈస్టర్ పండుగకు ముందుగా గుడ్ ఫ్రైడే అనే దినం వస్తుంది. ఆ రోజున యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలను అర్పించిన సంఘటనను స్మరించుకుంటారు. ఇది త్యాగానికి ప్రతీక. మనలో ప్రతి ఒక్కరూ సమాజం కోసం, కుటుంబం కోసం, ఇతరుల మేలుకోసం ఏదో ఒక త్యాగం చేయగలిగితేనే నిజమైన జీవితం సాధ్యమవుతుంది అనే భావనను ఈ దినం మనకు నేర్పుతుంది. గుడ్ ఫ్రైడే మనలోని స్వార్థాన్ని తొలగించి, పరుల పట్ల కరుణను పెంచే దినం. ఆ తరువాత వచ్చే ఈస్టర్ ఆదివారం పునరుత్థానానికి సంకేతం. యేసుక్రీస్తు మరణాన్ని జయించి మళ్లీ జీవించి లేచినట్లుగా, మన జీవితాల్లో ఎదురయ్యే కష్టాలు, అపజయాలు, బాధలు అన్నీ తాత్కాలికమే అన్న సత్యాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. ఒక మనిషి పడిపోవడం తప్పు కాదు, కానీ మళ్లీ లేవకపోవడమే అసలు వైఫల్యం. ఈస్టర్ మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, "ఎన్ని కష్టాలు వచ్చినా మళ్లీ లేచే శక్తి మనలో ఉంది" అనే నమ్మకాన్ని కలిగిస్తుంది.ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న అసహనం, ద్వేషం, అవినీతి, అన్యాయం వంటి సమస్యల మధ్య ఈస్టర్ సందేశం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. మనిషి తనలోని చెడు ఆలోచనలను, పాపప్రవర్తనలను విడిచిపెట్టి, సత్యం, నీతి, ప్రేమ మార్గాన్ని అనుసరించాలి అనే సందేశాన్ని ఈ పండుగ బలంగా వినిపిస్తుంది. మనం ఇతరులను క్షమించడం, సహాయం చేయడం, ప్రేమతో వ్యవహరించడం ద్వారా మాత్రమే సమాజం శాంతిమయంగా మారుతుంది.ఈస్టర్ సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు, భక్తి గీతాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక సంప్రదాయం. కానీ ఈ ఆచారాల కంటే ముఖ్యమైనది మనలో జరిగే ఆత్మపరిశీలన. మనం చేస్తున్న తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయడం, మనలోని చెడు లక్షణాలను తొలగించి మంచి లక్షణాలను పెంపొందించుకోవడం ఈ పండుగ యొక్క అసలు ఉద్దేశ్యం. ప్రతి ఒక్కరు తమ జీవితంలో ఒక కొత్త ఆరంభాన్ని ప్రారంభించడానికి ఈస్టర్ ఒక అవకాశం.పిల్లలలోనూ ఈస్టర్ పండుగ ద్వారా మంచి విలువలను నాటడం చాలా అవసరం. తల్లిదండ్రులు పిల్లలకు ఈ పండుగ యొక్క అసలు అర్థాన్ని వివరించి, త్యాగం, క్షమ, ప్రేమ, సేవ వంటి విలువలను నేర్పాలి. సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి ఇవే పునాది.అంతేకాకుండా, ఈస్టర్ పండుగ మనకు మానవత్వాన్ని గుర్తు చేస్తుంది. మతం, జాతి, భాష అనే భేదాలను పక్కనపెట్టి, అందరూ ఒకటిగా జీవించాలి అనే సందేశాన్ని ఇది ఇస్తుంది. ప్రతి మనిషిలోనూ దైవత్వం ఉంది. ఆ దైవత్వాన్ని వెలికితీయడం మన చేతుల్లోనే ఉంది.ఈస్టర్ అనేది కేవలం క్రైస్తవులకు మాత్రమే పరిమితమైన పండుగ కాదు; ఇది ప్రతి మనిషికి సంబంధించిన జీవన సందేశం. మనలోని చీకటిని తొలగించి, వెలుగులోకి నడిపించే మార్గదర్శకం. కాబట్టి ఈస్టర్ పండుగను మనం కేవలం ఒక ఆచారంగా కాకుండా, ఒక జీవన విధానంగా స్వీకరించాలి.

చివరిగా, ఈస్టర్ మనకు చెబుతున్న గొప్ప సత్యం – "ప్రేమ ఎప్పటికీ ఓడిపోదు, సత్యం ఎప్పటికీ నిలుస్తుంది, ఆశ ఎప్పటికీ చనిపోదు." మన జీవితాల్లో ఈ మూడు విలువలను ఆచరిస్తేనే నిజమైన పునరుత్థానం జరుగుతుంది. అదే ఈస్టర్ యొక్క అసలు అర్థం, అదే మన సమాజానికి అవసరమైన మార్గం.

## జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలంరాయి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన జయంతి వేడుకలలో కూడా ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారనడానికి బాబూ జగ్జీవన్ రామ్ నిదర్శనమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పోరాడిన ధీరుడు ఆయనని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి సామాజిక చైతన్యం తీసుకువచ్చిన మహానుభావుడు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. దేశ ఉప ప్రధానిగా, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా పనిచేసి చట్టసభల్లో తన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. దళిత జాతి అభ్యున్నతికే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు రాగిరి ఆనంద్ బాబు, దేవేందర్, మాజీ ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్‌లు కదిర్వన్, వేణుగోపాల్ రెడ్డి, బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయ ప్రకాష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, వైష్ణవి యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం : డీజీపీ శివధర్ రెడ్డి








### పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు : సైబరాబాద్ సీపీ డా.ఎం. రమేష్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను గౌరవించేందుకు శనివారం సైబరాబాద్ సీపీ కార్యాలయం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ బి.శివధర్ రెడ్డి సైబరాబాద్ హెడ్ క్వార్టర్‌లో పికిల్‌బాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం ఆయన ఆటలో పాల్గొని కొంతసేపు ఆడారు.ఈ కార్యక్రమానికి డీజీపీ బి.శివధర్ రెడ్డి, పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్, అక్షయ విద్యా ఫౌండేషన్ చైర్మన్ జే.వివేక్ ఆనంద్, వ్యవస్థాపకుడు, ఉపాధ్యక్షుడు టి. ప్రసాద్, వ్యవస్థాపకుడు, ట్రస్టీ ఎస్.జనార్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్న ప్రతి విద్యార్థి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ.... గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కారణమైన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు, ఫ్యాక్టరీలు నిర్వహిస్తున్న వారు అవసరం ఉన్నవారి కోసం కొంత భాగాన్ని కేటాయించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.ఈ దిశగా ఎస్.జనార్ధన్ వారి కుమారుడు టి.ప్రసాద్ అక్షయ విద్యా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమాజానికి ఇటువంటి ఫౌండేషన్లు ఎంతో అవసరమని,నాశనం కాని అక్షరానికి నాందిగా అక్షయ విద్యా ఫౌండేషన్ నిలుస్తోందన్నారు.అలాగే విద్య సరిగా లేని ప్రాంతాల్లో ప్రజల దృష్టి, ప్రభుత్వ దృష్టి తగ్గే అవకాశం ఉండటంతో పాటు నేరాల శాతం పెరిగే ప్రమాదం ఉంటుందని తెలిపారు.అలాంటి ప్రాంతాల్లో అక్షయ విద్యా ఫౌండేషన్ రాత్రి సమయాల్లో కూడా ట్యూషన్లు, స్టడీ అవర్స్ నిర్వహిస్తూ గత 16 సంవత్సరాలుగా నిరంతరం సేవలందించడం ప్రశంసనీయం అని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ...వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు.టూ వీలర్‌పై ప్రయాణించే ప్రతిసారీ హెల్మెట్ ధరించడం భయంతో కాదు, బాధ్యతగా చేయాలని కోరారు.చాలామంది హెల్మెట్ ధరించినప్పటికీ స్ట్రాప్ బకిల్ (బెల్టు) పెట్టుకోకపోవడం వల్ల ప్రమాద సమయంలో అది జారి పోయి రక్షణ కలగడం లేదని వివరించారు. కాబట్టి హెల్మెట్‌తో పాటు స్ట్రాప్ బకిల్ కూడా ఖచ్చితంగా ధరించాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అలవాటు కల్పించాలని కోరుతూ, సమాజానికి గొప్ప సేవ అందిస్తున్న అక్షయ విద్యా ఫౌండేషన్‌ను అభినందించారు.పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.... డీజీపీ శివధర్ రెడ్డి,సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ అక్షయ విద్యా ఫౌండేషన్‌కు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. సమాజంలోని చివరి అంచు వరకు విద్య చేరేలా చేయడానికి అక్షయ ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తోందని,ఈ సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు.అక్షయ విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ట్రస్టీ జనార్ధన్ మాట్లాడుతూ... ఒక చిన్న సెంటర్‌తో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 140 సెంటర్లుగా విస్తరించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని తెలిపారు.

ప్రతి విద్యార్థికి విద్య హక్కు అనే నమ్మకంతో,కెమిస్ట్రీ ఫిజిక్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి, ఆధునిక సాంకేతికతతో బోధన అందిస్తున్నామని చెప్పారు.అలాగే ఏపీఎస్ఆర్టీసీతో సమన్వయం చేసి విద్యార్థులకు రవాణా సదుపాయాలు కల్పించడం కూడా ఫౌండేషన్ ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు. ట్యూటర్లను నియమించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నామని తెలిపారు. ఈ అదనపు సదుపాయాలన్నీ పూర్తిగా ఉచితంగా అందిస్తూ,పేద విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం ఇవ్వడం సంస్థ లక్ష్యమని చెప్పారు.అక్షయ విద్యా ఫౌండేషన్ కు సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ అండగా నిలుస్తున్నారని,విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఆయన వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని సహకరించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఆకలికి అన్నం,వస్త్రం ఇవ్వడం తాత్కాలిక సహాయం మాత్రమే కానీ, విద్య ఇవ్వడం జీవితాన్ని మార్చగల శక్తి కలిగినదని, ఒక వ్యక్తి చదువుకుంటే మూడు తరాల భవిష్యత్తు మారుతుందనే సంక ల్పంతో సంస్థ పనిచేస్తోందని జనార్ధన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్, రిటైర్డ్ డీసీపీ మురళీధర్, ఏవిఎఫ్ సభ్యుడు,ఏవిఎఫ్ చైర్మన్ జె. వివేక్ ఆనంద్,ఏవిఎఫ్ వ్యవస్థాపక మరియు ఉపచైర్మన్ టి. ప్రసాద్,ఏవి ఎఫ్ వ్యవస్థాపక,ట్రస్టీ ఎస్. జనార్ధన్,ఏ విఎఫ్ సభ్యురాలు (సంగమిత్రా పాఠశాల) జి.అరణ్యధి,ఏవిఎఫ్ సభ్యుడు (హోండా ప్రైడ్) సురేశ్ రెడ్డి,ఏవిసభ్యుడు (ఫార్చ్యూన్ మోటర్స్) నీరవ్ మోది,ఏవిఎఫ్ దాత (ఎన్ వి చారిటబుల్ ట్రస్ట్) సిఏ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

- దేశానికి చేసిన సేవ మరువలేనిది
- ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు పెద్దోళ్ల ఆనంద్ కుమార్



**తాండూరు ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి :** భారతదేశ తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ నాయకుడు పెద్దోళ్ల ఆనంద్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి స్మరించుకు న్నారు. అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు గొప్ప సంఘ సంస్కర్త గా భారతదేశానికి ఎన్నో సేవలు అందించిన మహనీయుడని చెప్పారు. పార్లమెంటులో 40 సంవత్సరాలు అనేక కీలక పదవులు పొంది భారత దేశానికి విశేష సేవలు అందించారని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో వెళ్లడంతో ఆశయాలను నెరవేచ్చిన వాళ్ళం అవుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎన్.యాదప్ప, బి.లాలప్ప, పి.శ్రీనివాస్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సమతా దివస్ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు



**పరిగి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** సమతా దివస్ సందర్భంగా పరిగి పట్టణంలో బీజేపీ నాయకులు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ (1908–1986) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడని, దళిత నేత, మాజీ ఉప ప్రధాని. 'బాబూజీ'గా ప్రసిద్ధి చెందిన ఆయన, సుమారు 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా (రక్షణ, వ్యవసాయ, కార్మిక) పనిచేసి రికార్డు సృష్టించారని అన్నారు. 1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపించి, అంటరానితనానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్, అనుష, తుమ్మల రమేష్, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలంతో పాటు కంకంటి, దోమ శ్రీశైలం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్-దర్గా మార్గంలో మురికి చెట్ల తొలగింపు

- శుభ్రతకు మున్సిపల్ ప్రత్యేక చర్యలు



**పరిగి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు సుల్తాన్పూర్ నుండి దర్గా వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న మురికి చెట్లను ఆదివారం తొలగించారు. ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్ పాల్గొని పనులను పర్యవేక్షించారు. కౌన్సిలర్లు శశాంక్ రెడ్డి, యూసుఫ్ తోపాటు అక్బర్ హుస్సేన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, వెంకట్రాం రెడ్డి, ఎక్స్ వార్డు సభ్యుడు సర్వర్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి అలాగే సుల్తాన్పూర్ యువత సక్రియంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో శుభ్రత తోపాటు అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు కూడా స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకుని సహకరించాలని కోరారు.

## చలివేంద్రం ఎర్పాటు చేయడం అభినందనీయం

తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వేంకటేశ్






**తలకొండపల్లి ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** వేసవిలో ప్రజలకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వేంకటేశ్ అన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో తలకొండపల్లి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తలకొండపల్లి మండల మాజీ జెడ్పీటిసి ఉప్పల వేంకటేశ్ ముఖ్య అతిథులుగా హాజరై పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తలకొండపల్లి మండలానికి వేలాదిమంది ప్రయాణీకులు వస్తుంటారని వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్‌ను అభినందించారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పద్మ నరసింహా,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, సర్పంచ్‌లు వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, దాసరి మల్లేష్, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, నాయకులు కండె జగతయ్య, కటికెల పాండు యాదవ్, మల్లేష్, సుధాకర్, జంగయ్య, సజ్జు పాష, రమేష్ తదితరులున్నారు..

## అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన శ్రీరామ్ నగర్ బి & సి బ్లాక్ కమిటీ సభ్యులు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కార్యాలయం లో ప్రశాంత్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ బి బ్లాక్ సి బ్లాక్ కి చందిన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క కార్యకర్త నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డానీ, శీను పొదిలి, రిషి మహారాజ్, వినయ్ షాగంటి, సాయి కుమార్,శ్రీకాంత్, వినయ్ వర్మ,మోహిత్ నాయుడు, రంజిత్, రవి, అరుణ్ కుమార్, తరుణ్ కుమార్, గోపాల్, మహేష్, మునీష్ పాల్గొన్నారు.

## గూడూరు గ్రామంలో దశాబ్దాల కల నెరవేరింది – ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం ఘనంగా

ముస్తాబాద్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి): గూడూరు గ్రామంలో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇళ్ల కల ఈరోజు నెరవేరింది. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్రామంలో



ఘనంగా నిర్వహించారు. గత పది సంవత్సరాల కాలంలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా గ్రామానికి రాకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల లోపలే 13 ఇళ్లు మంజూరు కావడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది.

ఈ సందర్భంగా గూడూరు గ్రామ సర్పంచ్ చీటీ సునీత , గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకలి బాబు , ఉప సర్పంచ్ ప్రభాకర్ , వార్డ్ మెంబర్లు శ్రీను, లావణ్య, శ్రీలత పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత...



కోనరావుపేట, ఏప్రిల్.05(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రవి, గత నెల రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి నిజామాబాద్ కు చెందిన మిత్రులు 41 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన మిత్రులు కలిసి వారికి నగదు సహాయం అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం అందజేయాలని పిలుపునిచ్చారు .అందజేసిన ఆర్థిక సహాయం వల్ల కుటుంబానికి కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ సహాయ కార్యక్రమాన్ని అందజేసిన మిత్రులను గ్రామస్తులు అభినందించారూ.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

చొప్పదండి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): చొప్పదండి బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ వివిధ శాఖలలో కేంద్రమంత్రివర్యులుగా సుదీర్ఘంగా 40 సంవత్సరాలు విధులు నిర్వర్తించారని అన్నారు. దేశ అభ్యున్నతిలో ఎంతగానో కృషి చేసినటువంటి వ్యక్తి అని, ఇండో పాక్



యుద్ధ సమయంలో దేశ రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి శత్రుదేశానికి గుణపాఠం నేర్పారని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ సమాజ శ్రేయస్సు పాటుపడుతూ సామాజిక సమానత్వాన్ని పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ హాజరయ్యారు. వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, అలుగొత్తుల సురేష్, గుర్రం సుజిత్ రెడ్డి, కొత్త గంగారెడ్డి, ముద్దం తిరుపతి, వడ్లూరి శ్యామ్, సంఘం మండల అధ్యక్షుడు కడారి గంగరాజు, రిటైర్డ్ డిఈఓ గొల్లపల్లి మోహన్, ఉపాధ్యాయుడు సముద్రాల అంజయ్య, రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ ఎనగందుల రాజయ్య, కల్లపల్లి రత్నం, మాజీ కౌన్సిలర్ కొత్తూరు మహేష్, బిఆర్ఎస్ నాయకులు మాచర్ల వినయ్, కడారి రాజలింగం, సంబోధి రాజేష్, బిజిలి తిరుపతి, తోడేటి రత్నం, కల్లేపల్లి కనకయ్య ,కొత్తపెల్లి చింటూ, పెద్దెల్లి శ్రీనివాస్, కనకం శ్రీను ,కడారి హరీష్ అనంతుల నరేష్ ,మాచర్ల ప్రదీప్ ,సన్నీ, కోలాపురి ప్రభాకర్, కసిగంటి కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

శంకరపట్నం: ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు, స్వతంత్ర సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి చేసిన సేవలు అపారమని అన్నారు. దళితుల సాధికారత, సమానత్వం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారుకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరెపెల్లి ఓదేలు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.



## కుల వివక్షను ఎదుర్కొని పోరాడిన నాయకుడు జగ్జీవన్ రామ్

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- కరీంనగర్‌లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాళి

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 5( ప్రజాజ్యోతి ) సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు, దళిత జాతి



రత్నం బాబూ జగ్జీవన్ రామ్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశ సేవనే పరమ ధర్మంగా భావించి ఆచరించిన నాయకుడిగా ఆయనను కొనియాడారు.బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బండి సంజయ్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి, చిన్నప్పటి నుంచే కుల



వివక్షను ఎదుర్కొని పోరాడిన నాయకుడు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. బలహీన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాంతం కృషి చేసిన ఆయన, “కష్టాలను జయించడం, బలహీన వర్గాల కోసం నిలబడడం, దేశ సేవే పరమ ధర్మం” అనే సిద్ధాంతాలతో ప్రజలకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు.1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల నుంచి 1986లో మరణించే వరకు నిరంతరం పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగిన జగ్జీవన్ రామ్, కేంద్రంలో సుమారు 29 సంవత్సరాలపాటు మంత్రిగా సేవలందించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీతో కలిసి పనిచేసిన ఆయన, రాజకీయ, సామాజిక రంగాల్లో అజాతశత్రువుగా నిలిచారని అన్నారు. యువత జగ్జీవన్ రామ్ చూపిన మార్గాన్ని అనుసరించి సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.

మేయర్ క్యాంపు కార్యాలయం ప్రారంభం

అనంతరం కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మేయర్ క్యాంపు కార్యాలయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ పిఈటి లకు ప్రాధాన్యత...

### మేయర్ కోలగాని శ్రీనివాస్వైవేటు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపు లలో ప్రైవేట్ పీ ఈ టీ లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. జిల్లా






ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ సిక్స్ లీగ్ క్రికెట్ ట్రోఫీ ఆదివారంతో ముగిసింది. స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందని విద్యార్థులను క్రమశిక్షణగా తీర్చిదిద్దే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ సంవత్సరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పీ ఈ టీ లు క్రీడారంగంలో జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోనే ముందంజలో నిలుపాలని సూచించారు. జిల్లా ప్రైవేటు పిఈటి సంఘానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో బిజీ బిజీగా ఉండే పీఈటీలు ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఎలాంటి పోటీలు నిర్వహించిన తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం మేయర్ శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ ను ప్రైవేటు పిఈటి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేటా టిఎస్ అధ్యక్షులు బాబు శ్రీనివాస్ గౌడ్, శ్లోక స్పోర్ట్స్ నిర్వాహకులు బూర్ల అనిల్, అమృత్, ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతంరెడ్డి, కోశాధికారి కంకటి అనూప్ కుమార్, సిలివేరి మహేందర్, భార విద్యాసాగర్, మహేష్, ఆనంద్, శ్రీధర్, మనీ, వినయ్, ఉదయ్ , రామకృష్ణ, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కనకం సమ్మయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కటకం లోకేష్ తోపాటు సుమారు 150 మంది ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న పిఈటిలు పాల్గొన్నారు.

## సెస్ వ్యవహారంలో కేటీఆర్ రెండు నాల్కల ధోరణి: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి

ముస్తాబాద్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సెస్



వ్యవహారంలో కేటీఆర్ రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సెస్‌లో జరిగిన అవకతవకలపై కేటీఆర్ ఆదేశాలతోనే ఎంక్వైరీకి సిఫారసు జరిగిందని తెలిపారు. శ్రీరంగ రావ్ కమిటీ కూడా సెస్‌ను ఎన్‌పీడీసీఎల్ లో విలీనం చేయాలని సిఫారసు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అదే విధంగా సెస్‌ను ఎన్‌పీడీసీఎల్‌లో విలీనం చేసిన తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం సరికాదని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ పాలనలో సెస్‌లో భారీ అవినీతి, దోపిడీ జరిగిందని ఆరోపిస్తూ, 2006 నుండి 2026 వరకు సెస్ ఎన్నో నష్టాలను చవిచూసిందన్నారు. కేటీఆర్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన కమిటీ కూడా అవకతవకలను నిర్ధారించిందని తెలిపారు. అయితే ఆ విషయాలను దాచిపెట్టి తమ దోపిడీ బయటపడుతుందనే భయంతో బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

సెస్‌లో జరిగిన అవినీతిని కప్పిపుచ్చేందుకు పత్రాలను సైతం కాల్చివేసిన ఘటనలు ఉన్నాయని ఆరోపించారు. సెస్‌ను పాలనా పరంగా నిర్వీర్యం చేసి ఖజానాను లూటీ చేసిన వారు ఇప్పుడు గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.

సెస్‌లో జరిగిన అవినీతిపై గ్రామ సభలు ఏర్పాటు చేసి సంతకాల సేకరణ చేసి ఉన్నతాధికారులకు పంపుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ కూడా ఈ వ్యవహారంపై స్పందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, సీనియర్ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, ఉచ్చిడి బాల్ రెడ్డి, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను కుమార్, వెలుముల చంద్రారెడ్డి, బద్దిపడగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరవై ప్లస్ లోముప్పైల ఉండాలి అంటే ఆరోగ్య సూత్రాలు.

వేములవాడ,ఏప్రిల్,5:ప్రజాజ్యోతి ఇటీవలే ఓ సర్వేలో తేలిన విషయాలు.. 11% శాతమే 60 దాటుతున్నారు .. 7% శాతం మాత్రమే 65 దాటి 70కి రీచ్ కాగలుగుతు





న్నారు.. 5% శాతం మాత్రమే 80కి రీచ్ కాగలుగుతున్నారు.. 3% శాతం మాత్రమే 80 దాటగలుగు తున్నారు. అధిక మరణాల సంఖ్య 70–80 మధ్యనే ఉంటోం ది. 50–55 దాటినవారు కూడా ఈ డేటాని గమనించాలి. వర్రీ ఫ్రీ & టెన్షన్ ఫ్రీ లైఫ్ కి ఈసింపుల్ సూత్రాలు పాటించండి సంతోష మే సగంబలం ఎప్పుడు ఆనందం గా ఉండే ప్రయత్నం చేయండి కోపం, ద్వేషం, ఆవేశం, అహం కారం ఈ దుష్టచతుష్టయన్ని వది లేయండి స్వీట్ సాల్ట్ బాగ తగ్గిం చేయండి ఇంటి ఇలవేలుపు, ఇష్ట దైవం పై నమ్మకం పెంచుకోండి కడుపు లో ఎప్పుడ మంచి నీరు ఉండేలా చూసుకోండి. యూరినే షన్ ఐన తరువాత ఓ అరగ్లాసు మంచి నీళ్ళు తాగడం మరువ కండి వ్యాయామం వాకింగ్ సైక్లిం గ్ సమయం క్రమం తప్పకుండా వీటిలో ఒకటి రెండు చేస్తుండండి అరగంట ఒకసారి కదలిక ఉండే లా చూసుకోండి ఈట్ టులివ్ పిండి పదార్థాలు తగ్గించి ప్రొటీన్లు విటమిన్లు ఎక్కువగా తీసుకోండి కాఫీ టీ రోజుకి మూడుసార్లు మిం చకుండా తీసుకోండి అలవాటు ఉంటే మోహాలు వ్యామోహాలు వదిలేయండి ఆరోగ్యం సహకరిం చినంత వరకు సంవత్సరానికి రెండుసార్లు ఊళ్ళకి యాత్రలకి వెళుతుండండి. ఫారిన్ టూర్స్ తగ్గించండి ఎవరినీ విమర్శించ కండి ద్వేషించకండి పిల్లలు పెద్ద వాళ్ళయ్యారు గనుక వారి విష యంలో జోక్యం చేసుకోకండి. అడిగితేనే సలహాలు సూచనలు ఇవ్వండి అందుబాటులో ధ్యాన కేంద్రాలు ఉంటే వెళుతుండండి బిగుసుగా ఉండే బట్టలు వేసుకో కండి. ఉన్నఅభిరుచులను హాబీలు పెంచుకోండి మెదడుకు పదు ను పెట్టే క్రాస్ వర్డ్ పజిల్స్, సుడో కు, చేస్తుండండి మనసుకు నచ్చి న పుస్తకాలు చూడండి చదవం డి. సపోర్ట్ లేకుండా మెట్లు ఎక్క దం దిగడం చేయవద్దు ఎస్కలేట ర్లు వాడ వద్దు హెల్త్ చెకప్స్ క్రమం తప్ప కుండా చేసుకుంటూ వైద్యు ల సలహాలు పాటిస్తుండండి ఓల్డ్ మెమొరీస్ గుర్తు చేసుకుంటూ మీ వయసువారితో షేర్చేసుకుంటుం డండి ఎప్పుడు పాజిటివ్ దృక్పథంతోనే ఉండండి

## ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండా ఎగురవేత

చొప్పదండి, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ చొప్పదండిలోని తన నివాసం పై బీజేపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయన తన భార్య హేమతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. “నా కుటుంబం బీజేపీ కుటుంబం” అని పేర్కొంటూ పార్టీ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6న స్థాపించబడిన భారతీయ



జనతా పార్టీ దేశంలో జాతీయత, సేవా భావం, సుశాసనం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న మహత్తర రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. 1980లో పార్టీ ఆవిర్భవించిందని, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆలోచనల ఆధారంగా పార్టీ బలంగా ఎదిగిందని వివరించారు. అలాగే నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా పేదల సంక్షేమం, గృహ నిర్మాణం, ఉజ్వల గ్యాస్, ఆయుష్మాన్ ఆరోగ్య సేవలు, రైతుల అభివృద్ధి వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పిలుపునిచ్చారు.జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త తమ ఇంటిపై బీజేపీ జెండాను ఎగురవేయాలని, అలాగే ఏప్రిల్ 6న ప్రతి పోలింగ్ బూత్‌లో బీజేపీ జెండా ఎగురవేయాలని అన్నారు. పార్టీ పట్ల గౌరవం, ఐక్యతను చాటే ఈ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని కోరారు.చొప్పదండి నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య- నర్సయ్య ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

తంగళ్ళపల్లి ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామంలో వేద మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ సిద్దిపేట వారు సారంపల్లి గ్రామ బిడ్డ డాక్టర్ బాలుసాని ప్రశాంత్ గౌడ్ సహకారంతో డాక్టర్ ఆదర్శ్ చిల్డ్రన్ స్పెషలిస్ట్,డాక్టర్ శ్రీధర్ జనరల్ ,ల్యాప్రోస్కోపీ సర్జన్ గార్లచే ఉచిత వైద్య శిబిరం. పిల్లలకు మరియు పెద్దలకు



వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులు పంపిణి చేసిన వైద్యులు. వైద్య శిబిరన్ని నిర్వహించిన వైద్యులకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య – నర్సయ్య,వార్డ్ సభ్యులు సుంకటి రమేష్,రాధ వినయ్,ఎండి.ఖాదర్,బుర్ర భారతవ్వ,దాసరి లలిత,గుండి శారద,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ కోల అంజనేయులు,సుంచుల కుమారస్వామి,గడ్డమీది శ్రీనివాస్,జింక ఆనందం,సుంచుల కిషన్,బాలుసాని రమేష్,బుర్ర శ్రీనివాస్,కోల ఎల్లయ్య,దాసరి ఆంజనేయులు,రాముల బాబు,గుగ్గిళ్ల రాము,అభిషేక్,శరత్,బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) మండేపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ సర్పంచ్ గాధగోని సాగర్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. లబ్ధిదారులు బండి చంద్రయ్య తండ్రి. మైసయ్య 43,000,బుర్ర లస్మవ్వ



భర్త. భూమయ్య 10000, కొంపెల్లి నాగరాజు తండ్రి. లక్ష్మణ్ 18000, సత్తు లచ్చిరెడ్డి తండ్రి. చంద్రయ్య 60,000. కాకర్ల శిరీష భర్త ముద్దాల పరుశురాములు 19000లకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆసాని మహిపాల్ రెడ్డి,హారిక,భూమవ్వ,ప్రశాంత్, చందు,మునిగేలా రాజు,భూపతి,వార్డ్ సభ్యులు,ఆమరగొండ ప్రభుదాస్,జడల ఆనంద్,మూర్తి,మైపాల్ రెడ్డి,బాలకిషన్ లచ్చిరెడ్డి,గ్రామస్తులు,మండల నాయకులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలను కుటుంబాన్ని పరామర్శించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి

వీణవంక, ఏప్రిల్ 5 ( ప్రజాజ్యోతి ) హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి తండ్రి, వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన కొలను మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు.మృతుడి కుటుంబాన్ని పాడి ఉదయానంద్ రెడ్డి పరామర్శించి,



కొలను మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుని పెద్ద కుమారుడు కొలను సుభాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కొలను మధుసూదన్ రెడ్డి మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పలువురు పిలుపునిచ్చారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బైరవునిపల్లి లో ఆయన విగ్రహం కు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ప్రతినిధి పెద్దపాక ముత్తయ్య మాట్లాడారు...మహనీయుడు చూపిన మార్గం ను అనుసరించాలని సూచించారు. ఆయన మార్గంలో నడవటమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి వెంకటేశ్వర్లు, పి.వెంకట్, గుండు సైదులు తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు. మండలం లోని రాయగూడెం లో బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం నునిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### చెయ్యి ఎత్తినా ఆపని బస్సు..
## ఆగ్రహించిన ప్రయాణికులు..
– బస్సుకు బైక్ అడ్డం పెట్టి నిరసన




**నేలకొండపల్లి, ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి:** చేయ్యి ఎత్తినా బస్సు ఆపకుండా వెళ్లటంతో ప్రయాణికులు అగ్రహించి... గొడవకు దిగారు... బైక్ బస్సు కు అడ్డం పెట్టి నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ ఆర్టీసీ డిపో బస్సు ఆదివారం కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న బస్సు డ్రైవర్ తో వాగ్వివాదం కు దిగారు. నేలకొండపల్లి మండల కేంద్రం వద్ద స్టేజీ వద్ద ఆపకుండా వెళ్లటంతో ప్రయాణికులు అగ్రహాం వ్యక్తం చేశారు. బస్సు కోసం కొంత దూరం పరుగెత్తారు. అయినప్పటికీ ఆపకుండా వెళ్లటంతో కొంత మంది ప్రయాణికులు బైక్ పై వెళ్లి బస్సు కు అడ్డంగా బైక్ ను పెట్టి నిరసన వ్యక్తం చేశారు. డ్రైవర్ తో గోడవ కు దిగారు. ఎర్రటి 'ఎండలో బస్సుల కోసం ప్రయాణికులు నిలబడి ఉన్నప్పటికీ ఆపకుండా పోవటం పై మండిపడ్డారు. ప్రయాణికులు డ్రైవర్ తో వాగ్వివాదం కు దిగన తరువాత ప్రయాణికులు బస్సు ఎక్కారు. ఎర్రటి ఎండలో బస్సుల కోసం అవస్థలు పడుతున్నామని ఆర్టీసీ అధికారులు బస్సుల పై పర్యవేక్షణ కరువైందని ప్రయాణికులు వాపోయారు.

### క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో
## క్రీస్తు పునరుద్దాన సువార్త
– సమాధిని గెలిచాడు గీతాలతో భారీగా ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు





**చింతకాని ఏప్రిల్ 05ప్రజాజ్యోతి ప్రతినిధి** చింతకాని మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో.. క్రీస్తు పునరుద్దాన సువార్తను ఆదివారం తెల్లవారుజామున క్రీస్తు చనిపోయి మూడవ రోజున తిరిగి లేచాడని చింతకాని మండలం కేంద్రంలోని వీధి,వీధి తిరుగుతూ.. ఏసుక్రీస్తు మనుషుల పాపలు తూడ్చి వేయటానికి, పాపుల నిమిత్తం కల్వరి సిలువలో రక్తం చిందించి, ప్రాణం పెట్టి, మరణించి తిరిగి మూడవ రోజున లేవడం పునరుద్ధానం మరణం పై విజయం అని మానవులు కూడా మరణించిన తర్వాత తిరిగి లేస్తారు అని గుర్తుగా ఈస్టర్ ను ప్రపంచవ్యాప్తంగా..జరుపుకుంటారని ప్రపంచంలో యేసు క్రీస్తు వారు ఒక్కరే తిరిగి లేచారని, క్రీస్తు మరణ రాజ్యసవార్తను ప్రజలకు వివరిస్తూ.. భారీ ర్యాలీగా సువార్త చేసి, ప్రతి ఒక్కరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో.పాస్టర్స్ క్రైస్ట్ చర్చ్ వేముల ఆకాష్, జంగాల ప్రకాష్ బాబు,బైబిల్ మిషన్ విజయరత్నం, విశ్వవాణి విజయ్ కుమార్,సీ ఎస్ఐ సుందర్ కాంత్, మిస్పా పాస్టర్ రాజేష్, క్రీస్తు సంఘం దావీద్, రవీంద్రబాబు, క్రైస్ట్ చర్చ్ సంఘ పెద్దలు వేముల శ్రీనివాసరావు, తలారి లక్ష్మీనారాయణ,వెర్పుల అనిల్ కుమార్, గుండెపోగు నరేష్,గంటెల కిరణ్,వేముల కిషోర్,తలారి గోపి, అన్ని సంఘల సభ్యులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### 28వ వార్డులో
## వెలుగులు నింపిన కొత్త కరెంట్ పోల్స్
– సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు చొరవకు ప్రజల అభినందనలు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి లైట్లు అమర్చడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు కరెంట్ ఏఈతో మాట్లాడి శనివారం కొత్త పోల్స్ ఏర్పాటు చేయించిన విషయం విధితమే. తాజాగా ఆదివారంఆ పోల్స్‌కు లైట్లు కూడా అమర్పించడం ద్వారా వార్డులో ఉన్న వెలుతురు సమస్యకు పరిష్కారం చూపినట్లు అయ్యింది. గతంలో చీకటి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం లైట్లు ఏర్పాటు కావడంతో రాత్రి సమయంలో సౌకర్యంగా మారిందని స్థానిక వాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన కౌన్సిలర్ దండి రంగారావుకు ప్రజల నుంచి అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.

### బాబు జగజ్జివన్ రావు విగ్రహాన్ని
## ఆవిష్కరించిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర



**వేంసూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** మండలంలోని భరణిపాడు గ్రామంలో ఆదివారం బాబు జగజీవన్ రావు విగ్రహాన్ని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు గ్రామంలోని దళితవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసింది దాని పక్కనే బాబు జగజ్జివన్ రావు విగ్రహాన్ని ఈరోజు ఆవిష్కరించారు గ్రామంలోని మాజీ సర్పంచ్ బోయ ఏసు విగ్రహాన్ని దానం చేశారు అలాగే మందుపాటి మహేశ్వరరెడ్డి, మందపాటి వెంకటరెడ్డి గుడి వెంకటరెడ్డి ఈ నిర్మాణానికి కృషి చేశారు ఈరోజు ఘనంగా బాబు జగ్జీవన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఫ్రెండ్స్ యూత్ వారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు మండలంలోని అన్ని గ్రామాల నుండి ఈ కార్యక్రమానికి ప్రజలు విరివిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎఫ్ నాయకులు బిఆర్ఎస్ సర్పంచుల ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు అధిక సంఖ్యలో చుట్టుపక్కల ప్రాంతం నుండి ప్రజలు హాజరయ్యారు.

### నాగులవంచ గ్రామంలో బాబు
## జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు
– చింతకాని మండల ఎంఆర్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో
– ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు



**చింతకాని ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో జగ్గం హోటల్ సెంటర్లో ఉన్న బాబు జగ్జీవన్ రావ్ గారి కాంస్య విగ్రహానికి పూలదండతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో, ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, ఆశయాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా నేటి సమాజంలో ఒక గొప్ప సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మరియు దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్119వ జయంతిని ప్రతి సంవత్సరంహాఏప్రిల్ 5నహాఘనంగా జరుపుకుంటారు. "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన ఆయన, అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో జన్మించారు. హాబాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకత.. భారత చరిత్రలో అత్యధిక కాలం (30 సంవత్సరాలకు పైగా) కేంద్ర మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయన పేరిట ఉంది. వారి సేవలు భారత ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో), వ్యవసాయ మంత్రిగా (హరిత విప్లవం సమయంలో) కీలక పాత్ర పోషించారు.వారి ఆశయం కుల రహిత సమాజ స్థాపన మరియు అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం కృషి, వారి సేవలు ఎన్నటికీ మరువ లేనిది. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి రవీంద్రబాబు, కూరాకుల గోపయ్య,గంధం జగజీవన్ రావు, కొల్లి బాబు, గుండ్ల రాంబాబు, గంధం వెంకటేశ్వర్లు, పడిశాల సాయి, పడిశాల కృష్ణ, పడిశాల భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర వైద్య సేవలు అమోఘం
– ప్రముఖ వైద్యులు చీకటి భారవి





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** గత పది సంవత్సరాలుగా,120 నెలలుగా ఎటువంటి విరామం లేకుండా ఖమ్మం రూరల్ మండలంలో తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్ లోని తమ్మినేని సుబ్బయ్య భవన్లో గత దశాబ్ద కాలంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తుండటం అమోఘమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు చీకటి భారవి అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద తమ్మినేని సుబ్బయ్య భవన్లో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపును ఆదివారం డాక్టర్ భారవి సందర్శించారు.ఈ సందర్భంగా భారవి మాట్లాడారు.కేవలం రూ.100కే నెలకు సరిపడా మందులు బిపి,షుగర్ వ్యాధిగ్రస్తులకు అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేద ప్రజలంతా ఆరోగ్యాలతో జీవించాలని వంద రూపాయలుకే మందులు అందజేయడం సుబ్బయ్య ట్రస్ట్ కే సాధ్యమైందన్నారు.మరెన్నో సేవలు సీపీఎం,తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించాలని,ప్రజలకు మరెన్నో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల్లోపు బయటకు రావద్దన్నారు.కొబ్బరినీళ్లు, మజ్జిగ సేవించాలని తెలిపారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,ఏదులాపురం మున్సిపాలిటీ,రూరల్ మండల కార్యదర్శులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వల్లమూడి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్,వైద్యులు పిల్లలమర్రి సుబ్బారావు, పొన్నం వెంకటరమణ, నిర్వాహకులు ఇంటూరి అశోక్,నందిగామ కృష్ణ,తోట పెద్ద వెంకటరెడ్డి,గోగుల నాగరాజు, పుచ్చకాయల నాగేశ్వరరావు,నాగచైతన్య రెడ్డి,రమేష్ తదితరులు తదితరులు ఉన్నారు.

### ఘనంగా బాబు
## జగ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు





**ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:** సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రాయ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాయ్ పరిపాలన దక్షతతో అఖండ భారతవనికి విశేష సేవలు అందించారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రాయ్ దేశ ఉప ప్రధానిగా అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఖాసీమ్, కోశాధికారి బన్సీలాల్, న్యాయవాదులు దంతాల ఆనంద్, వెంకటేశ్వర్లు, మహేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభం






**ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:** రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నెహ్రు చౌక్ లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని రాజస్థాన్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాధ్ లాహోటి, బాలాజీ రాంమందిర్ అధ్యక్షుడు సునీల్ తోత్ల లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజస్థాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్ లో ప్రతి ఏడాది వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చల్లని మినరల్ వాటర్ ను చలివేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఇల్లందుకు వచ్చే ప్రజలకు మంచినీటి కోసం ఇబ్బందులు పడవద్దని రాజస్థాన్ సేవా ట్రస్ట్ ద్వారా మంచినీటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు రాజస్థాన్ సేవా ట్రస్ట్ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ సేవా ట్రస్ట్ సభ్యులు మనోహర్ తివారి, రాజు జవద్, ముకేశ్, శర్మ, కైలాష్ కొలారియా, కైలాష్ లాహోటి, రాజారాం తదితరులు పాల్గొన్నారు.ఖ

## అతివేగంగా కారు ఆటో ఢీ
– నుజ్జునజ్జైన ఆటో
– పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు







**ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:** అతివేగంగా వస్తున్న కారు ఆటో ఎదురెదురుగా అతి వేగంగా ఢీకొనడంతో ఆటో నుజ్జునుజ్జైన ఘటన ఆదివారం ఇల్లెందు మండలం ముకుందాపురం ప్రధాన రహదారిపై జరిగింది. ఇల్లందు నుంచి మహబూబాబాద్ వైపుగా వెళ్తున్న కారు బయ్యారం నుంచి ఇల్లెందు వైపు వస్తున్న ఆటో మితిమీరిన వేగంతో వస్తున్న క్రమంలో ఆటో కారు ఎదురుగా ఢీకొట్టుకోవడంతో ఆటో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రమాద ఘటన సమయంలో ఉన్న ప్రజలు పేర్కొంటున్నారు.

# కబ్జాకు పన్నాగం

మొదటిపేజీ తరువాయి..

పోలీసులతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. "అక్కడ 40ఏళ్లుగా సాగుచేసుకుంటున్న కౌసల్య, మమతలాంటి మహిళా రైతులను రూ. 5-10లక్షలు ఇచ్చి పంపించేందుకు చూస్తున్నారు. బోర్లు, కంచెలు ధ్వంసం చేస్తున్నారు. ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట, 6ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నింటినీ.. ఆక్రమణకు పాల్పడిన కంపెనీలు ధ్వంసం చేశాయి. లచ్చమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మర్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. పర్యావరణానికి ఇంత ముప్పు వాటిల్లుతున్నా హైడ్రా ఎందుకు మౌనంగా ఉంది? అధికార పార్టీ నేతల కబ్జాలు హైడ్రాకు కనబడవా..? పేదోడికో న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా?" అని ఆయన ప్రశ్నించారు. చెరువుల్ని కాపాడుతామని చెప్పుకునే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నాదర్‌గుల్ ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని నిలదీశారు. తమ భూములు కబ్జా చేస్తున్నారని పేద రైతులు ఫిర్యాదు ఇచ్చినా.. హైడ్రా కళ్లు మూసుకుందని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములు.. ప్రభుత్వ భూములేనని 2005లోనే అప్పటి ఆర్డీవో స్పష్టం చేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. దీన్ని సవాల్ చేస్తూ కొందరు ప్రైవేట్ వ్యక్తులు కోర్టులకు వెళ్లగా.. 2017లో సుప్రీంకోర్టు, 2022లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించాయని పేర్కొన్నారు. సాగుభూమినే కాకుండా 80 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గుట్టలను కూడా వదల్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇంత మైనింగ్ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ భూములు తనవేనని శివరాజ్ బహదూర్ అనే వ్యక్తి నిజాంకాలం నాటి మాటలు చెబుతూ.. 2016లో ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ అనే కంపెనీలకు విక్రయించారని హరీశ్‌రావు ఆరోపించారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలు ఉండే అవకాశం లేదనీ, సెక్షన్ 8, 17 ప్రకారం సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా ఈ భూములను అమ్మే హక్కు ఎవరికీ ఉండదని స్పష్టం చేశారు. ఈ విక్రయాలు చెల్లవని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని, ఆ నిర్ణయాన్నే హైకోర్టు సమర్థించిందని పేర్కొన్నారు. భూభారతిలోనూ భూమి నిషేధిత జాబితాలోనే ఉందని వివరించారు. నాదర్‌గుల్‌లోని 373 ఎకరాల భూములపై చాలా ఏండ్లుగా పోరాటం జరుగుతున్నదని, ఆ భూములు తనవేనని, నిజాం నుంచి తనకు సంక్రమించినట్టు శివరాజ్ బహదూర్ అనే వ్యక్తి క్లెయిమ్ చేయగా, దానిపై కోర్టులోనూ అనేక వివాదాలు నడిచాయని హరీశ్‌రావు గుర్తుచేశారు. 2005లోనే అప్పటి ఆర్డీవో అది ప్రభుత్వ భూమని స్పష్టంచేశాని చెప్పారు. నాదర్‌గుల్‌లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాపెడుతున్నారని, కాపాడాలని 2007లో ప్రతిపక్షనాయకుడి హోదాలో చంద్రబాబునాయుడు నాటి సీఎం వైఎస్సార్‌కు లేఖరాశారని, స్థలం వద్దకు వెళ్లిపోరాటం చేశారని గుర్తుచేశారు. 2008లో నాటి వైఎస్సార్ ప్రభుత్వం ఆ స్థలాన్ని సర్కార్ భూమిగా ప్రకటించడమేగాక, తెలంగాణ మౌలిక వసతుల కల్పన సంస్థకు అప్పగించిందని, కొంత స్థలాన్ని యూనిటెక్ అనే కంపెనీకి కేటాయించిందని వివరించారు. ఆ భూములను పదేండ్ల పాటు కేసీఆర్ ప్రభు త్వం రక్షించిందని తెలిపారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ భూములను భక్షిస్తున్నదని, అధికారంలోకి వచ్చిన 10 రోజుల్లోనే భూ కబ్జాకు తెరలేపిందని నిప్పులుచెరిగారు. 373 ఎకరాల భూమి మీద 600 మంది పేద రైతులు బతుకుతున్నారని తెలిపారు.

## ఒలింపిక్స్ పతకాల గెలుపులో వెనుకంజ

**దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవు**

**సదుపాయాల కల్పనలో దేశానికే తెలంగాణ ఆదర్శం**

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు**

జాతీయ స్థాయిలో పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2026 ముగింపు వేడుకల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని కొనియాడారు. పోలీసు గూఢచారిగా బీఎన్ మల్లిక్ దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాల కంటే వెనకబడి ఉన్నామన్న సీఎం రేవంత్ రెడ్డి దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సదుపాయాల



కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించామని, తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేసినట్లు గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తోందని తెలిపారు. బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు, డీఎస్పీ ఇచ్చి ప్రోత్సహించామన్నారు. క్రికెటర్ సిరాజ్‌కు రూ.కోటి, ఇంటి స్థలంతో పాటు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చి సత్కరించినట్లు తెలిప్నురు. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరమైన విషయమని ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారని అన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో చాలా ముందున్నారని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఒలింపిక్స్‌లో భారత పుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం లేకపోవటం విచారకరమని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# తరుముకొస్తున్న యుద్ధ మేఘాలు!

మొదటిపేజీ తరువాయి..

సైనిక చర్య మాత్రమే కాదని అంతకు మించి అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఐక్యరాజ్యసమితి అణు పర్యవేక్షణ సంస్థ ఇరాన్‌లోని అణు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. యుద్ధం గనుక అణు స్థాయికి చేరితే, అది కేవలం ఇరాన్‌కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్త వాతావరణాన్ని ప్రభావితం చేసే న్యూక్లియర్ వింటర్ కు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. టెహ్రాన్ వంటి జనసాంద్రత కలిగిన నగరాలపై బాంబులు వేయడం అంటే లక్షలాది కుటుంబాలను, చిన్నారులను బలితీసుకోవడమేనని, యుద్ధ కాంక్షతో ఉన్న నాయకులు వాస్తవ పరిస్థితులను గ్రహించడం లేదని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహాలకు వ్యతిరేకంగా ప్రజా ఆగ్రహం పెల్లుబుకుతోంది. గత శనివారం అమెరికా వ్యాప్తంగా జరిగిన నో కింగ్స్ భారీ ప్రదర్శనల్లో సుమారు కోటి మంది పాల్గొన్నట్లు సమాచారం. నియంతృత్వ పోకడలు వదలాలని, ఇరాన్‌పై అనవసర యుద్ధాన్ని ఆపాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. వాషింగ్టన్ డి.సి మొదలుకొని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు రోడ్లపైకి వచ్చి మానవత్వం కోసం గొంతు వినిపిస్తున్నారు. అయితే ఈ నిరసనల్నిచూసి ట్రంప్ మరింతగా రెచ్చిపోతున్నారు. ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధంలో ఇప్పటికే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సహా పలువురు కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ కూడా ప్రతీకారంగా క్షిపణి దాడులకు దిగుతోంది. ఇజ్రాయెల్ తాజాగా ఇరాన్ అణు కేంద్రాలపై నేరుగా దాడులు చేయడంతో అణు ప్రమాదం పొంచి ఉందని అంతర్జాతీయ సమాజం భయపడుతోంది. యుద్ధం వల్ల సామాన్య ప్రజలే భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు అని ఐక్యరాజ్యసమితి ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతానికి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ప్రపంచ దేశాలు కోరుతున్నప్పటికీ, యుద్ధ జ్వాలలు ఏ క్షణమైనా అదుపు తప్పేలా కనిపిస్తున్నాయని.. అత్యంత భయంకరమైన పరిస్థితులు ఎదురు వస్తున్నయని భయపడుతున్నారు. అయితే ఎంత యుద్ధం జరిగినా అణుయుద్ధం మాత్రం జరగకూడదని ప్రపంచం కోరుకుంటోంది.

# ట్రంప్ గడువు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

గడువును మరోసారి పొడిగిస్తూ మంగళవారం రాత్రి 8 గంటల వరకు సమయం ఇస్తున్నట్లు ప్రకటించారు. ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్టులో ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఒప్పందానికి రాకపోతే లేదా జలసంధిని తెరవకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. "మంగళవారం కీలకమైన రోజు. ఇరాన్‌లో విద్యుత్ కేంద్రాలు, వంతెనలు లక్ష్యంగా మారతాయి" అంటూ కఠిన భాషలో హెచ్చరికలు జారీ చేశారు. ఇది మొదటిసారి కాదు. గత నెల చివర్లోనే ట్రంప్ ఇరాన్‌కు 48 గంటల గడువు ఇచ్చారు. ఆ తరువాత ఆ గడువును పలుమార్లు పొడిగించారు. తాజాగా మళ్లీ గడువు పెంచడం ద్వారా చర్చలకు ఇంకా అవకాశం ఉందనే సంకేతాలు ఇచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే ట్రంప్ వ్యాఖ్యలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. "ఒప్పందం కుదరకపోతే అక్కడ ఉన్నదంతా ధ్వంసం చేస్తాం" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు యుద్ధ మేఘాలను మరింతగా గుమిగూడేలా చేస్తున్నాయి. అదే సమయంలో చర్చలు కొనసాగుతున్నాయని, ఒప్పందం సాధ్యమేనని కూడా సూచించారు. ఇరాన్ ప్రజలపై ప్రభావం గురించి వచ్చిన ప్రశ్నలకు ట్రంప్ స్పందిస్తూ, అక్కడి ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని, తమ చర్యలకు మద్దతు ఇస్తారని అన్నారు. "వాళ్లు భయంతో జీవిస్తున్నారు. కానీ మేము మధ్యలో వెనక్కి తగ్గం" అని వ్యాఖ్యానించారు.ఇక ఇటీవల ఇరాన్‌లోని ఒక పెద్ద వంతెనపై దాడి జరిగినట్లు ట్రంప్ ప్రకటించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. "ఇరాన్‌లోని అతిపెద్ద వంతెన కూలిపోయింది. ఇంకా చాలా జరుగుతుంది. ఇప్పటికైనా ఒప్పందం చేసుకోండి" అంటూ మరోసారి హెచ్చరించారు. ఇదిలా ఉండగా, ఇరాన్ కూడా అమెరికా హెచ్చరికలకు కౌంటర్ ఇచ్చింది. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ, తమ మౌలిక వసతులపై దాడి జరిగితే తగిన విధంగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు. "అమెరికాకు సంబంధించిన ఏ మౌలిక వసతులైనా మా లక్ష్యంగా మారతాయి" అని హెచ్చరించారు. ఇక మరో సంచలన వ్యాఖ్యలో ట్రంప్, ఇరాన్‌లో జరిగిన నిరసనల సమయంలో అమెరికా ఆయుధాలు పంపిందని పేర్కొన్నారు. అవి కుర్దుల ద్వారా పంపించామని, కానీ అవి వారే దాచుకున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అదే సమయంలో నిరసనల సమయంలో ఇరాన్ ప్రభుత్వం వేలాది మందిని చంపిందని ఆరోపించారు. ఇరాన్‌లో జరిగిన నిరసనలు మొదట ఆర్థిక సమస్యలతో ప్రారంభమై, తరువాత రాజకీయ రూపం దాల్చాయి. ఈ నిరసనల్లో వేల మంది మరణించినట్లు మానవ హక్కుల సంస్థలు పేర్కొంటున్నాయి. అయితే ఇరాన్ ప్రభుత్వం మాత్రం ఇది విదేశీ శక్తుల ప్రేరేపణతో జరిగినదని ఆరోపిస్తోంది. మరోవైపు, ఇరాక్‌లో అమెరికా దౌత్య కార్యాలయాలు, సైనిక స్థావరాలపై దాడులు జరగడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. ఇరాన్ మద్దతుతో ఉన్న మిలీషియా గ్రూపులు అమెరికా లక్ష్యాలపై దాడులు చేస్తున్నట్లు సమాచారం. అమెరికా విదేశాంగ శాఖ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఇరాక్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. "అమెరికా సిబ్బంది, స్థావరాలను రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడం" అని అమెరికా స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో బగ్దాద్‌లోని అమెరికా ఎంబసీ, ఎర్బిల్‌లోని కాన్సులేట్‌పై పలుమార్లు దాడులు జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక ఇరాన్ మద్దతు గల ఇస్లామిక్ రెసిస్టెన్స్ గ్రూప్ ఇటీవల డ్రోన్లు, క్షిపణులతో అమెరికా స్థావరాలపై దాడులు జరిపినట్లు సమాచారం. ఏప్రిల్ 3న మాత్రమే 19 దాడులు జరిగినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇరాన్ కూల్చేసిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమాన పైలట్‌ను కాపాడామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకోసం ఆదివారం తెల్లవారుజామున (ఏప్రిల్ 5న) అమెరికా సైన్యం అత్యంత సాహసోపేతమైన, అద్భుతమైన సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌ను నిర్వహించిందని ఆయన వెల్లడించారు. అమెరికాకు చెందిన ఒక్క సైనిక యోధుడినీ యుద్ధ భూమిలోనే వదిలేసి వచ్చేది లేదని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం ట్రూత్ సోషల్‌లో ప్రెసిడెంట్ ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. శుక్రవారం రోజు(ఏప్రిల్ 3న) ఇరాన్‌లోని ఓ దట్టమైన పర్వత ప్రాంతంలో చిక్కుకున్న ఆ పైలట్‌కు గాయాలయ్యాయని, కానీ సురక్షితంగానే ఉన్నాడని ఆయన తెలిపారు. ఈ యుద్ధంలో భాగంగా ఇరాన్ గడ్డపై అమెరికా నిర్వహించిన రెండో రెస్క్యూ ఆపరేషన్ ఇదేనని ట్రంప్ చెప్పారు. దీనికి ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే, ఆ వివరాలను తాము ముందుగా ప్రకటించలేదన్నారు. రెండు వేర్వేరు సార్లు శత్రుదేశ భూభాగం లోపలికి చొచ్చుకెళ్లి ఇద్దరు అమెరికా పైలట్లను కాపాడటం సైనిక చరిత్రలో ఇదే తొలిసారి అని ట్రంప్ పేర్కొన్నారు. తన ఆదేశం మేరకు ఎఫ్-15 పైలట్‌ను కాపాడే రెండో రెస్క్యూ ఆపరేషన్‌లో అత్యంత ప్రమాదకర ఆయుధాలతో కూడిన డజన్ల కొద్దీ యుద్ధ విమానాలు పాల్గొన్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం (ఏప్రిల్ 3) నుంచి ఆదివారం (ఏప్రిల్ 5న) వరకు గంటలు గడిచే కొద్దీ ఇరాన్ దళాలు అమెరికా పైలట్‌కు చేరువగా కదిలాయని, ఇక ఇదే సమయంలో 24 గంటల పాటు పైలట్ లొకేషన్‌ను అమెరికా ఆర్మీ ఎప్పటికప్పుడు ట్రాక్ చేసిందన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌ను తమ ఆర్మీ చాలా చాకచక్యంగా ప్లాన్ చేసి, పైలట్‌ను కాపాడిందని అమెరికా ప్రెసిడెంట్ కొనియాడారు. దానికి బదులుగా ఇరాన్, పైలట్ కోసం రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న విమానాన్ని కూల్చివేసినట్లు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) వెల్లడించింది. శత్రుదేశానికి చెందిన విమానాన్ని ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో ఐఆర్‌జీసీ దళాలు నేలమట్టం చేశాయని ఇరాన్ మీడియా తెలిపింది. అది అమెరికా దళానికి చెందిన సీ-130గా పేర్కొంది. ఫరాజ్ రేంజర్స్ అనే పోలీసు కమాండో యూనిట్ ఈ విమానాన్ని కూల్చివేసినట్లు ఖతార్ మీడియా తెలిపింది. ఇతర ఫైటర్‌జెట్లకు సీ-130 రీఫ్యూయలింగ్ చేసేందుకు వచ్చినట్లు పేర్కొంది. అయితే, ఆ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని సిబ్బందికి సంబంధించి ఎలాంటి సమాచారం వెలువడలేదు. అంతేకాదు, ఈ విషయంపై అమెరికా నుంచి కూడా ఎలాంటి స్పందన లేదు.ఇదిలా ఉండగా, అమెరికాకు చెందిన అనేక విమానాలను ఇరాన్ సాయుధ దళాలు కూల్చివేసినట్లు ఇరాన్ మీడియా కథనాలు తెలిపాయి. అదేవిధంగా అమెరికా దళాలకు చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ ఆ విషయాన్ని వెల్లడించినట్లు పేర్కొన్నాయి. అయితే, కూల్చేవేసిన వాటిల్లో ఒక జ-130 విమానంతో పాటు, రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లు ఉన్నాయని ఖతమ్ అల్- అన్బియా కేంద్ర ప్రధాన కార్యాలయ ప్రతినిధి తెలిపారు. మరోవైపు, 48 గంటల్లోగా హర్మూజ్‌ను తెరవాలని లేదంటే నరకం చూపిస్తామని శనివారం ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం జారీ చేశారు. అయితే, ఈ విషయంపై ఇరాన్ గట్టిగా బదులిచ్చింది. 'ట్రంప్ హెచ్చరిక తెలివితక్కువ చర్య' అని అభివర్ణించింది. తమ వంతెనలను లక్ష్యంగా చేసుకుంటామని ట్రంప్ చేస్తున్న బెదిరింపులు హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. శత్రువులు తమ మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే తీవ్రంగా స్పందిస్తామని ఇరాన్ హెచ్చరించింది. అదేవిధంగా, అమెరికా- ఇజ్రాయెల్‌కు త్వరలోనే బిగ్ సర్‌ప్రైజ్ ఇవ్వనున్నామని ఇరాన్ భద్రతాధికారి ఒకరు పేర్కొన్నారు. యుద్ధంలో ఇరాన్ తన సొంత ప్రణాళికలు, నిర్దిష్ట లక్ష్యాల ప్రకారమే ముందుకు వెళ్తోందని తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా లక్ష్యాల జాబితా లోపభూయిష్టంగా ఉందన్నారు.

# హర్మ్యూజ్ దాటిన మరో భారత నౌక 'గ్రీన్ ఆశా'

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా భారత నౌకల రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. తాజాగా 'గ్రీన్ ఆశా' అనే భారత జెండాతో కూడిన ఎల్పీజీ నౌక ఈ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ ప్రాంతంలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి ఈ కీలక సముద్ర మార్గాన్ని దాటిన తొమ్మిదో భారత ట్యాంకర్ ఇదే కావడం గమనార్హం. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన ఈ మార్గంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అయినప్పటికీ, ఇంధన అవసరాల దృష్ట్యా భారత్ ఈ మార్గంపైనే ఆధారపడుతోంది. గ్రీన్ ఆశా కంటే ముందు కూడా అనేక భారత నౌకలు ఈ ప్రాంతాన్ని విజయవంతంగా దాటాయి. బీడబ్ల్యూ టైర్, బీడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సుమారు 94,000 టన్నుల కార్గోను రవాణా చేశాయి. మార్చి నెలలో ఎంటీ శివాలిక్, ఎంటీ నందా దేవి అనే ట్యాంకర్లు 92,700 టన్నుల ఎల్పీజీని గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేర్చాయి. వీటితో పాటు, ముడి చమురు, ఇతర ఇంధనాలను కూడా భారత నౌకలు రవాణా చేస్తున్నాయి. 'జగ్ లాడ్కి' అనే ఆయిల్ ట్యాంకర్ యూఏఈ నుంచి 80,000 టన్నుల ముడి చమురును ముంద్రా పోర్టుకు తీసుకురాగా, 'జగ్ ప్రకాశ్' నౌక ఒమన్ నుంచి ఆఫ్రికా మార్కెట్లకు గ్యాసోలిన్‌ను చేరవేసింది. దేశీయ ఇంధన భద్రత కోసం ఈ ప్రమాదకర మార్గంలో ప్రయాణం తప్పడం లేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# అసెంబ్లీ పట్టని వారికి వేతనాలు అవసరమా?

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్, అసెంబ్లీలు కేవలం భవనాలు మాత్రమే కాదు. అవి కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిబింబాలు. సామాన్యుడు తన గొంతును నేరుగా వినిపించలేని చోట, తన ప్రజాప్రతినిధి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భావిస్తాడు. కానీ, నేడు చట్ట సభలకు హాజరుకాకుండానే భారీ వేతనాలు అందుకుంటున్న ప్రజాప్రతినిధుల తీరు ఈ నమ్మకాన్ని ప్రశ్నిస్తోంది. అంతేకాదు, ప్రజల్లో వారిపై విశ్వాసం సన్నగిల్లేలా చేస్తోంది.

ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రతిపక్ష నేత, మాజీ సీం కేసీఆర్ సభకు రాకపోయినా కోట్ల రూపాయల జీతాలు తీసుకుంటున్నారని అసెంబ్లీ సాక్షిగా ప్రస్తవించడం చర్చనీయాంశంగా మారింది. ఇది సాధారణ రాజకీయ విమర్శ కాదు. 'పని చేయని వారికి వేతనం పొందే హక్కు ఉందా.'? అనే ప్రాథమిక సూత్రాన్ని ఇది తట్టిలేపుతుంది. ఇదే అంశం గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోనూ చర్చకు వచ్చింది. సభకు గైర్హాజరు అయ్యే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల జీతభత్యాలు, అలవెన్సుల చెల్లింపు విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అభ్యంతరం తెలపడంతో, స్పీకర్ అయ్యన్న పాత్రుడు "నో వర్క్ – నో పే" సిద్ధాంతాన్ని సూచించారు. ఈ డిమాండ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా బలపడుతోంది.

తెలంగాణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల జీతభత్యాలు దేశంలోనే అత్యధికం. నెలకు సుమారుగా రూ.2.5 లక్షలకు పైగా వస్తాయి. ఇవి ప్రభుత్వ ఖజానా నుంచి కాకుండా, ప్రజల పన్నుల రూపంలో వస్తాయి. మధ్యతరగతి వేతనపరుల కష్టం, శ్రమజీవుల చెమట నుంచి చెల్లించే పన్నులే ఇవని ప్రజాప్రతినిధులు గుర్తెరగాలి. ప్రజల పక్షాన మాట్లాడతామని ప్రమాణం చేసి, సభకు రాకుండా ఆ సొమ్మును స్వీకరించడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అవుతుంది.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కేవలం ఓటు వేయడంతో ముగియవు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరిగినప్పుడే ఎన్నికల ప్రక్రియకు సార్థకత లభిస్తుంది. ముఖ్యంగా ప్రతిపక్షం సభలో లేకపోతే ప్రభుత్వంపై పర్యవేక్షణ లోపిస్తుంది. బలమైన ప్రతిపక్షం లేని సభలో పారదర్శకత మృగ్యమై, పాలనలో జవాబుదారీతనం తగ్గిపోతుంది. ప్రజాధనాన్ని స్వీకరిస్తూ సభకు హాజరు కాకపోవడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. ప్రజలు ఎన్నికల సమయంలో తమ ప్రాంత సమస్యలు సభలో ప్రస్తావించి, అభివృద్ధి కోసం కృషి చేస్తారని విశ్వసిస్తారు. కానీ సభకు హాజరు కాకపోతే ప్రజల గొంతు ఎక్కడ వినిపిస్తుంది? ఇది ప్రజాస్వామ్యాన్ని ఓటు వేసే ప్రక్రియగా మాత్రమే పరిమితం చేస్తుంది. ఎన్నికల తర్వాత సమస్యలను పక్కన పెట్టడం ప్రజాస్వామ్య ఆత్మకు విరుద్ధం.

ఇలాంటి పరిస్థితుల్లో వ్యవస్థాత్మక మార్పు అత్యవసరం. "నో వర్క్, నో పే" విధానం ఉద్యోగులకు మాత్రమే కాదు, ప్రజాప్రతినిధులకు కూడా వర్తింపజేయాలి. అసెంబ్లీ సమావేశాలకు నిర్దిష్ట హాజరు శాతం తప్పనిసరి చేస్తూ కఠిన నిబంధనలు తీసుకురావాలి. కనీస హాజరులేని సభ్యుల జీతాల్లో కోత విధించడం లేదా నిలిపివేయడం వంటి చర్యలు ఉండాలి. అవసరమైతే సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలి. ఇది శిక్ష కాదు, బాధ్యతను గుర్తు చేసే వ్యవస్థ. ప్రతి అసెంబ్లీ సెషన్ లో ఒక్కో ఎమ్మెల్యే సభలో ఎన్ని రోజులు ఉన్నారు.? ఎన్ని ప్రశ్నలు అడిగారు.? అనే వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

కేవలం చట్టాలే కాదు రాజకీయ పార్టీలు కూడా తమ బాధ్యతను గుర్తెరగాలి. ప్రతీ అసెంబ్లీ సెషన్ ప్రారంభానికి ముందే పార్టీ లెజిస్లేటివ్ సమావేశం ఏర్పాటు చేయాలి. అవసరమైతే సభలో ఎలా మసులుకోవాలో తమ సభ్యులకు తర్ఫీదు ఇవ్వాలి. క్రమతప్పకుండా సభకు హాజరు కావాలని ఆదేశాలివ్వాలి. అసెంబ్లీకి గైర్హాజరయ్యే సభ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. సభను బహిష్కరించడం లేదా గైర్హాజరు కావడాన్ని ఒక నిరసనగా కాకుండా, బాధ్యతారాహిత్యంగా పరిగణించే సంస్కృతి రావాలి.

ప్రజాస్వామ్యం అంటే హక్కుల సంబరం మాత్రమే కాదు, బాధ్యతల కలయిక. ప్రజలు ఇచ్చిన అధికారం హోదా మాత్రమే కాదు, గురుతర బాధ్యత. దాన్ని విస్మరించి జీతాలకు పరిమితం కావడం ప్రజల విశ్వాసాన్ని వంచించడమే. ఇది కొనసాగితే ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లుతుంది. ఈ సమస్యను దీర్ఘకాలికంగా పరిష్కరించాలంటే చట్టపరమైన సంస్కరణలతో పాటు ప్రజల్లో అవగాహన పెరగాలి. ప్రజాప్రతినిధుల పనితీరును ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, పదవీకాలం మొత్తం పరిశీలించే సంస్కృతి ఏర్పడాలి. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ఈ విషయంలో కీలకం. పౌర సమాజ సంస్థలు, మీడియా డేటా ఆధారంగా విశ్లేషించి ప్రజలకు తెలియజేయాలి.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అసలైన న్యాయ నిర్ణేతలు. తమ బాధ్యతలను విస్మరించి, కేవలం హోదాను, జీతాలను అనుభవించే ప్రజాప్రతినిధులకు ఆ ప్రజాక్షేత్రంలోనే తగిన గుణపాఠం చెప్పాలి. మరోసారి ఎన్నికల్లో పోటీ చేయాలంటేనే భయపడేలా ప్రజాతీర్పు ఉండాలి. అంతిమంగా.. వ్యవస్థాపకమైన మార్పులు, చట్టపరమైన సంస్కరణలు తోడైనప్పుడే చట్టసభలు వాటి పవిత్రతను కాపాడుకోగలవు.



ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు, 9032042014

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967